# గుంటూరు వార్త

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్ : మంత్రి నాదెండ్ల

**తెనాలి మున్సిపాలిటీ మార్చి21(ప్రభాతవార్త):** తెనాలి పట్టణంలోని చెంచుపేటలో ఉన్న ఈద్గాహ్ వద్ద పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు మరియు వినియోగ మనసు, మనోగతం పవిత్రమవుతుందని, సమాజంలో పరస్పర గౌరవం, సౌభ్రాతృత్వం పెంపొందుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ మత, వర్గ భేదాలను పక్కన పెట్టి ఐక్యంగా జీవించడం సమాజ అభివృద్ధికి అవసరమని స్పష్టం చేశారు.ఇటువంటి పండుగలు సమాజంలో ఐక్యతను బలపరచడంలో కీలక పాత్ర



దారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ ఈద్గాహ్‌కు చేరుకున్న వెంటనే ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రముఖులు ఆయనకు సాదర స్వాగతం పలికారు. అనంతరం మతపరమైన ఆచారాలు, ప్రార్థనలలో పాల్గొన్న మంత్రి నాదెండ్ల అక్కడికి విచ్చేసిన భక్తులతో సన్నిహితంగా ముచ్చటిస్తూ వారికి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రంజాన్ మాసం క్రమశిక్షణ, నిష్ఠ, సహనం, దాతృత్వం మరియు మానవతా విలువలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఉపవాస దీక్షల ద్వారా పోషిస్తాయని, రంజాన్ సందేశం శాంతి, సహనం, సేవాభావం అనే గొప్ప విలువలను అందరికీ తెలియజేస్తుందన్నారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని, అల్లా ఆశీస్సులు అందరికీ లభించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల ముస్లిం సోదరులతో కలిసి కొంత సమయం గడిపి, వారి సమస్యలు, అవసరాల గురించి ఆరా తీశారు. ప్రభుత్వ పరంగా అందించాల్సిన సహకారం విషయంలో ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, మసీదు కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రంజాన్ ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న పెమ్మసాని

**గుంటూరు మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి :** కఠిన ఉపవాస దీక్షలను భక్తి శ్రద్ధలతో పూర్తిచేసుకుని, రంజాన్ పండుగను ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకుంటున్న మాట్లాడుతూ ఉపవాసం ద్వారా సాధించే నియమం, సహనం, సేవా భావం ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. మత భేదాలు లేకుండా మనుషుల మధ్య ఐక్యత, సౌభ్రాతృత్వం



ముస్లిం సోదర సోదరీమణులందరికీ గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమసాని చంద్రశేఖర్ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. గుంటూరులోని స్థానిక ముస్లిం కళాశాలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహమ్మద్ తో కలిసి పెమ్మసాని శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మరింత బలపడాలని ఆయన ఆకాంక్షించారు. రంజాన్ పండుగ మనలో పరస్పర గౌరవం, ప్రేమ, దాతృత్వం పెంపొందించే పండుగగా నిలుస్తుందని, ఇలాంటి పర్వదినాలు సమాజాన్ని ఏకం చేసే శక్తిగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, ముస్లిం మత పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను మరింత ప్రత్యేకంగా నిలిపారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : చీఫ్‌విప్ జీవీ

**నూజెండ్ల, మార్చి21, ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. రైతన్నా మీ కోసం కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాముడుపాలెం లబ్ధిదారులతో నేరుగా చర్చించారు. గ్రామ కూడలిలో రైతులతో కలిసి రచ్చబండ నిర్వహిం చారు. వ్యవసాయానికి అవసరమైన సాగునీరు, ఎరువులు,గిట్టుబాటు ధర వంటి అంశాలపై రైతులతో ముఖాముఖిగా మాట్లాడి



గ్రామంలో ఆయన శనివారం విస్తృతంగా పర్యటిం చారు. గ్రామంలో గడపగడపకు వెళ్లి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ పథకం అందుతున్న తీరుపై తెలియజేశారు. గ్రామంలోని పంట పొలాలను స్వయంగా సందర్శించి,పంట ఎదుగుదల,ప్రస్తుత దిగుబడి పరిస్థితులపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఆయనతోపాటు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు

**అమరావతి, మార్చి21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సత్తెనపల్లి రోడ్డులో రంజాన్ వేడుకలు అంబరాన్నంటాయి. మసీదు ప్రాంగణం భక్తులతో నిండి పోవడంతో, ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో ప్రధాన రహదారిపైనే కూర్చుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఇమామ్ పవిత్ర రంజాన్ విశిష్టతను వివరిం చారు. రహదారిపైనే భక్తి భావంతో



నమాజ్ చేస్తున్న దృశ్యం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. క్రమశిక్షణతో ప్రార్థనలు ముగించి ఒకరికొకరు ఈద్ ముబారక్ తెలుపుకున్నారు.

## రైతుల సంక్షేమానికే అత్యంత ప్రాధాన్యత

### మిర్చి యార్డ్ చైర్మన్ కుర్రా అప్పారావు

**అగ్రికల్చర్ మార్చి 21, ప్రభాతవార్త :** అగ్రి హార్టికల్చర్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ కుర్రా అప్పారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ రకాలు అలాగే హైబ్రిడ్ విత్తనాలు నంబర్5, యు.ఎస్341 వంటి రకాల ప్రత్యేకతలను వివరించారు. ఈ సందర్భంగా యార్డ్ చైర్మన్ కుర్రా అప్పారావు మాట్లాడుతూ రైతుల క్షేమమే తమకు



సందర్భంగా మిరప పంటలో అధిక దిగుబడి అందించే విత్తనాల లక్షణాలపై విస్తృతంగా చర్చించారు. రైతులకు మెరుగైన దిగుబడి, నాణ్యమైన పంట ఉత్పత్తి సాధించడమే ప్రధాన లక్ష్యంగా ఈ సమావేశం కొనసాగింది. మిరప పంటలో అందుబాటులో ఉన్న వివిధ రకాల విత్తనాలు అయిన ఎల్.సీ.ఏ334, ఎల్.సీ.ఏ 620, ఎల్.సీ.ఏ625, సూపర్10, ప్రాప్రికా అత్యంత ప్రాధాన్యత అని పేర్కొన్నారు. రైతులకు లాభదాయకమైన, అధిక దిగుబడి ఇచ్చే విత్తనాల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రిహార్టికల్చర్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వైస్ చైర్మన్ డా. కరుణాకర్ బాబు , కుర్రా నాగేశ్వరావు, మురళీధర్, యార్లగడ్డ అంకమ్మ చౌదరి, కుర్రా పుండరీకాక్షుడు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుద్ధ సిలువ పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట, మార్చి 21 ప్రభాతవార్త :** మండలంలోని రావిపాడు గ్రామం నుండి కనపర్తి బాలయేసు పుణ్యక్షేత్రం వరకు రావిపాడు గ్రామస్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో చేపట్టిన పరిశుద్ధ



సిలువ పాదయాత్ర శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ప్రోటోకాల్ పక్కన పెట్టి, ఒక సామాన్య భక్తునిగా మారి తన భుజంపై పరిశుద్ధ సిలువను మోస్తూ గ్రామస్తులతో కలిసి పాదయాత్రలో ముందుకు సాగారు. క్రైస్తవ సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్నారు. భక్తి భావంతో సిలువను మోయడం చూసి అక్కడి భక్తులు, గ్రామస్తులు విశేషంగా ఆకర్షితుల య్యారు. పాదయాత్ర అనంతరం ఎమ్మెల్యే అరవింద బాబు మాట్లాడుతూ రాబోయే ఈస్టర్ పండుగను పురస్కరించుకుని నరసరావు పేట నియోజకవర్గ ప్రజలందరికీ ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. మత సామరస్యానికి, భక్తికి ప్రతీకగా సాగుతున్న ఈ పాదయాత్రలో పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతం అన్నారు. యేసుక్రీస్తు చూపిన త్యాగం, శాంతి, కరుణ మార్గం మానవాళికంతటికీ ఆదర్శనీ యమన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. భక్తి మార్గం మనిషికి మానసిక ప్రశాంతతను ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ఈ కార్యక్ర మంలో రావిపాడు గ్రామ పెద్దలు, చర్చి ఫాదర్లు, భారీ సంఖ్యలో క్రైస్తవ సోదరులు, భక్తులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు. యాత్ర ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా సాగడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## మత సామరస్యమే సమాజ బలం

### -ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మార్చి 21, ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవిని ముస్లిం సోదరులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి



ఎమ్మెల్యే గళ్ళా మాధవి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నగరంపాలెంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు శ్రీ భ్రమర టౌన్ షిప్స్ అధినేత గళ్ళా రామచంద్రరావు ఈద్ ముబారక్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ..... రంజాన్ మాసం ఆధ్యాత్మికత, నియమ నిష్ఠలకు ప్రతీక అని, నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించడం ద్వారా ఆత్మశుద్ధిని పొందుతూ, సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడమే రంజాన్ ప్రత్యేకత అని వివరించారు. ఈ పవిత్ర నెల మనకు త్యాగం, సహనం, దానధర్మాలు వంటి గొప్ప విలువలను గుర్తు చేస్తుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో ముస్లిం సోదరులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం మత సామరస్యానికి ప్రాధాన్యత ఇస్తూ, ముస్లిం మైనారిటీల అభ్యున్నతి కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని స్పష్టం చేశారు. ఈ ఈద్‌ఉల్‌ఫితర్ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రతి ఇంటిలో ఆనందం, శాంతి, ఐశ్వర్యం నిండాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆకాంక్షించారు.

## వర్షపు నీటితో ముంపుకు గురి కాకుండా

### 3 వంతెనలు,కంకర కుంట ఆర్‌యూబీల వద్ద యుద్ధ ప్రాతిపదికన చర్యలు

**గుంటూరు కార్పొరేషన్, మార్చి 21 (ప్రభాతవార్త) :** గుంటూరు నగరంలో శనివారం సాయంత్రం కూర్చున్న అకాల వర్షానికి నగర





ప్రజలు బెంబేలెత్తి పోయారు. గుంటూరు నగరంలో తూర్పు నుంచి పశ్చిమ వైపుకు, పశ్చిమ నుండి తూర్పు వైపుకు రాకపోకలు నిర్వహించేందుకు రెండు ప్రధానమైన మార్గాలు ఒకటి డొంక రోడ్డులోని మూడు వంతెనల సెంటర్ కాగా మరొకటి కంకర కుంట ఆర్యూబీలు. అయితే అకస్మాత్తుగా శనివారం సాయంత్రం భారీ ఈదురగాలులతో భారీ వర్షం కురిసింది. ఒకపక్క రంజాన్ పండుగ కాగా, ఈ బ్రిడ్జిల వద్ద తాము ఎన్ని కష్టాలు పడాల్సి ఉంటుందోనని అటుగా ప్రయాణించే వారంతా ఆందోళన గురయ్యారు. ఈ విషయాన్ని ముందుగానే గమనించిన గుంటూరు నగర కమిషనర్ కే మయూర్ అశోక్ ఇంజనీరింగ్ విభాగం అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. డొంక రోడ్డు 3 వంతెనల వద్ద, కంకర కుంట ఆర్ యు బీ లలో వర్షపు నీరు, తద్వారా చేరే మురుగునీరు నిలబడటానికి వీల్లేదని తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా అటుగా ప్రయాణించే వారంతా ట్రాఫిక్ సమస్యలో ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. దీంతో ఇంజనీరింగ్ అధికారులు రంగంలోకి దిగి మోటార్ల సహాయంతో వర్షపు నీటిని మెయిన్ డ్రైన్లలోకి మళ్ళించారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులతో పాటు గుంటూరు నగర ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో ప్రత్యేక చొరవ తీసుకొని ఏ సమస్య లేకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకున్నారు. పరిస్థితి సాధారణ స్థితికి తీసుకొని రావటంతో అటుగా రాకపోకలు నిర్వహించే ప్రయాణికులంతా ఉపశమనం పొందారు.

## ఆస్తి.అధికారం పై వ్యామోహం..

### తల్లి,చెల్లెళ్లపై విద్వేషం,ఇదే జగన్ పాలసీ : ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి 21, ప్రభాతవార్త:** ఆస్తిపాస్తుల్ని..అధికారాన్ని ప్రేమించాలి. తండ్రి వారసత్వంగా ఇచ్చిన సొమ్ములో వాటాలడిగే తల్లిని, చెల్లిని ద్వేషించాలి. బాబాయ్ హత్యతో లబ్ధిపొందాలి.. ఆయన బిడ్డను మాత్రం సూటిపోటి మాటలతో వేధించాలి. అన్నదే జగన్ పాలసీ అని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఈ ప్రాథమిక సిద్ధాంతాలకు కట్టుబడ్డ జగన్ ఐదేళ్లపాటు ప్రజలను, రాష్ట్రాన్ని ఆయన ఉద్ధరించినట్టు.. ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వం అసలేమీ చేయనట్టు నమ్మబలకడం సిగ్గుచేటన్నారు. 95 శాతం ప్రజల మద్ధతుతో భారీ విజయంతో అధికారంలోకి వచ్చిన కూటమిప్రభుత్వాన్ని ఆడిపోసుకోవడమే జగన్ పనిగా పెట్టుకున్నారన్నారు. చివరకు తన స్వార్థ, నీతిమాలిన రాజకీయాల కోసం కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరునితో రాజకీయాలు చేసే దుస్థితికి దిగజారారని దుయ్యబట్టారు. జగన్, వైసీపీనేతలు తమ కుట్ర రాజకీయాలకోసం ఆ పరంధామునితో పరాచకాలాడటం తక్షణమే మానుకోవాలని, లేకుంటే కాలం వారికి విధించే శిక్ష ఊహకు కూడా అందదు అని వ్యాఖ్యానిం చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సకుటుంబ సపరివారంతో స్వామి సేవలో తరిస్తూ.. భక్తుల యోగక్షేమాలు విచారిస్తుంటే... జగన్ తన క్రిమినల్ ముఠాతో, అవినీతి పరివారంతో వేంకటేశ్వరుని పవిత్రత.. తిరుమల ప్రతిష్ఠపై దుష్ప్రచారానికి తెగబడటం మహాపాతకమే అవుతుం దన్నారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధిని స్వాగతించ



కుండా... ప్రజలు మెచ్చే సంక్షేమాన్ని హర్షించకుండా, జన్మజన్మలకు సరిపోయేలా జగన్, వైసీపీనేతలు ఘోర పాపాలకు ఒడిగడుతున్నారని శాసనసభ్యులు ప్రత్తిపాటి శనివారం పేర్కొన్నారు.

## కాకాని శివాలయములో

### కానుకల హుండీలు లెక్కింపు పూర్తి

**గుంటూరు, మార్చి 21, ప్రభాతవార్త :** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో శనివారము ఉదయం కానుకల హుండీలను తెరచి కళ్యాణ మండపము నందు లెక్కించుట జరిగినదని ఆలయ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్, పాలకమండలి చైర్మన్ కోనూరి పూర్ణచంద్రరావు తెలిపారు. హుండీల లెక్కింపునకు దేవదాయశాఖ పర్యవేక్షణాధికారిగా తెనాలి వైకంఠపురం శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థాన సహాయకమీషనరు వి.అనుపమ హాజరైనారు.



శనివారము ఉదయం 9.00 గంటలకు ప్రారంభమైన హుండీల లెక్కింపు కార్యక్రమము సాయంత్రం గం.4.00 గంటల వరకు కొనసాగినది. దేవస్థానమునకు గడిచిన 84 రోజుల కానుకల హుండీల ద్వారా రూ.48,76,103/లు, అన్నదానము హుండీ ద్వారా రూ.2,81,368/లు, బంగారము 0.007.860 మి.గ్రా, వెండి 0.361.000 గ్రాములు, 127 అమెరికన్ డాలర్సు హుండీ ద్వారా ఆదాయము వచ్చినట్లు దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపినారు. హుండీ లెక్కింపు నందు దేవస్థాన ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, కార్యాలయ సిబ్బంది, పాలకమండలి చైర్మన్ కోనూరి పూర్ణచంద్రరావు, పాలకమండలి సభ్యులు కొమ్మూరి మల్లికార్జునరావు, భైరపనేని ధనలక్ష్మీ, బండారు మల్లేశ్వరి, వుల్లం రాజేశ్వరి, దూపాటి శివ శంకరరావు, పాముదుర్తి నాగలక్ష్మి, భారతీయస్టేట్ బ్యాంకు పెదకాకానిశాఖ మేనేజర్ శ్రీనివాసరావు, సిబ్బంది, సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు. పెదకాకాని స్టేషన్ పోలీసులు లెక్కింపు ప్రదేశము నందు పర్యవేక్షించినారు.

## పెనుగాలి వర్షంతో రహదారి పై విరిగిపడిన చెట్లు

**వట్టిచెరుకూరు, మార్చి 21, ప్రభాతవార్త :** మండలంలో శనివారం సాయంత్రం బలమైన పెలుగాలులు, ఉరుములు, మెరుములతో అకాల వర్షం కురిసింది. దీనితో కుర్నూతుల ఐదో మైలు వద్ద ఆర్ అండ్ బి రహదారి పక్కనున్న చెట్లు రోడ్డుకు అడ్డంగా విరిగిపడడంతో పూర్తిస్థాయిలో ట్రాఫిక్ స్తంభించిపోయి ప్రయాణికులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అగ్నిమపాక సిబంది, పోలీసులు, స్థానిక ప్రజలు వెంటనే చర్యలు తీసుకొని రహదారి అడ్డంగా



ఉన్న చెట్లను తొలగించారు. అనంతరం ట్రాఫిక్ క్లియర్ చేయగా మరల ఏటుకూరు గ్రామం వద్ద విద్యుత్ తీగలు తెగిపోవటంతో అక్కడ ట్రాఫిక్ కూడా అంతరాయం ఏర్పడి ప్రయాణికులు, వాహన శోధకులు ఇబ్బందులు పడ్డారు. సమయస్ఫూర్తితో స్పందించి విద్యుత్ పీకలను తొలగించడంతో ట్రాఫిక్ అంతరాయం లేకుండా సాగింది. ఇప్పటికే మండలంలో మిర్చి కోతలు పూర్తిస్థాయిలో జరుగుతున్నాయి. కూలీలచే కోయించిన మిర్చిని రైతులు కల్లాలలో ఆరబెడుతున్నారు. బలంగా ఈదురు గాలులు బలంగా విచడంతో మిర్చిపై కప్పిన పట్టాలు గాలికి ఎగిరిపోయి మిర్చి వర్షానికి తడిసిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. కల్లాలలో ఆరబోసిన మిర్చికి వర్షపునీరు చేరకుండా రైతులు కట్టలు వేశారు. మిర్చిని కాపాడుకునేందుకు రైతులు వర్షంలో నానా అగసాట్లు పడ్డారు. ఈ అకాల వర్షంవల్ల మొక్కజొన్న, మిర్చి రైతులకు నష్టం వాటిల్లిందని రైతులు తెలుపుతున్నారు. ఆరుగాలం పండించిన మిర్చి చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం కి తడిసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతులు ఆదుకోవాలని కోరుతున్నారు.

## 23 నుంచి ఐబిఎస్‌లో అంతర్జాతీయ సదస్సు : రెక్టార్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి21, ప్రభాతవార్త:** ఏఎన్‌యులోని డా.ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ స్టడీస్ (ఐబిఎస్) విభాగం ఆధ్వర్యంలో ఈనెల 23 నుంచి 25 వరకు మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సదస్సు డైరెక్టర్, ఏఎన్‌యు రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ తెలిపారు. రూసా 2.0 సహకారంతో ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఫిన్‌టెక్ ఇన్నోవేషన్స్ అండ్ బిజినెస్ అప్లికేషన్స్ అనే



అంశంపై ఈ సదస్సు ఏర్పాటుచేశామన్నారు. సదస్సుకు ఛీఫ్ ప్యాట్రన్‌గా ఐ/సి వీసి ఆచార్య కె.గంగాధరరావు, ముఖ్యఅతిధులుగా యుఎస్ఏలోని వెల్డెన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.రఘు కొర్రపాటి, కీనోట్ స్పీకర్‌గా పేఎయిడ్ పేమెంట్స్ ప్రవేట్ లిమిటెడ్ ఫౌండర్ సిఇఓ అల్కా మెహ్‌తా, నిప్పాన్ మ్యూచువల్ ఫండ్స్ ఇండియా లిమిటెడ్ (ఏపి,టిజి, కేరళ) వైస్ ప్రెసిడెంట్ రాబిన్స్ జాయ్, ఇన్ఫోసిస్ లిమిటెడ్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ డా. ఎం. ఉమా మహేశ్వరరావు, ఇండియా అండ్ యుఎస్ ఎర్నెస్ట్ యంగ్ సీనియర్ ఛీఫ్ ఫైనాన్షియల్ అనలిస్ట్ కె.ప్రేమ్ కుమార్, ఇన్ఫోసిస్ ఫినాకల్ గ్లోబల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జి.వెంకట రమణ గోశవి, ఎఫ్‌ట్రానిక్స్ సిఇఓ దాసరి రామకృష్ణ, వైట్ షీల్డ్ ఇన్సురెన్స్ నుంచి ఎంవివిఎన్.పాత్రుడు, సిటీబ్యాంక్ అండ్ వేల్స్ ఫర్గో ఫైనాన్షియల్ కన్సల్‌టెంట్ డా. వెంకట్ ఇక్కుర్తి, బ్యాంక్ ఆఫ్ టోక్యో సీనియర్ బ్యాంకింగ్ ప్రొఫెషనల్ జయశ్రీ వెంకటేష్, ఐఎంఆర్ఎఫ్ చైర్మన్ ఆచార్య రత్నాకర్ డిబి, హెచ్‌సిఎల్ టెక్ విజయవాడ సెంటర్ హెడ్ శివప్రసాద్, ఆర్ట్స్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎల్. ఉదయకుమార్‌లు పాల్గొంటారని పేర్కొన్నారు.

## మంగళగిరి ఎయిమ్స్‌లో లైంగిక వేధింపుల కలకలం

మంగళగిరి, మార్చి 21, ప్రభాతవార్త : మంగళగిరి ఎయిమ్స్ లో లైంగిక వేధింపుల కలకలం రేపుతున్నాయి. సెక్యూరిటీ సూపర్ వైజర్ మోహనాచారి వేధింపులు భరించలేక ఓ మహిళా సెక్యూరిటీ గార్డు ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. భర్త చనిపోవడంతో ఓ మహిళ ఎయిమ్స్‌లో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తుందని, ఈ క్రమంలో మోహనాచారి రాత్రి వేళల్లో ఫోన్ లు చేసి వేధిస్తున్నట్లు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదుతో అతడిని అరెస్టు చేసినట్లు తెలిపారు.

# ముస్లింలకు సేవ చేసుకోవడం ఆనందంగా ఉంది

## శాసనసభ్యుడు యరపతినేని

**పిడుగురాళ్ల, మార్చి 21 ప్రభాతవార్త:** తాను ముస్లిం కుటుంబంలో జన్మించకపోయినా ముస్లింలకు సేవ చేసుకునే భాగ్యం తనకు కలిగినందుకు ఎంతో ఆనదంగా ఉందని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా పట్టణంలో



ఈద్గాలో ముస్లింలు నిర్వహించిన పవిత్ర ప్రార్థనల్లో ఆయన పాల్గొన్నారు. ముందుగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని మాట్లాడుతూ ముస్లింలందరూ అష్ట ఐశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అన్ని వృత్తుల వారికి చేతి నిండా పని దొరికి ఆనందంగా ఉండాలని అల్లాహ్‌ను వేడుకున్నట్లు చెప్పారు. అల్లాహ్ దయ వల్ల సీఎం చంద్రబాబునాయుడు పల్నాడు జిల్లాకు చెందిన శాసనసభ్యులకు ర్యాంకులు ఇచ్చారని, తాను మొదటి ర్యాంకులో ఉన్నానని చెప్పారు. తనకు మద్దతిస్తున్న వారికి 70 శాతం మంది ముస్లింలు ఉండడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ముమ్ముందు 90 శాతం మంది ముస్లింలు తనకు మద్దతివ్వాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. గత పాలకులు ఈద్గాలో ముస్లింలకు సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి పార్టీల పేరుతో ఎటువంటి అభివృద్ధి చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండు ఈద్గాలను ఏర్పాటు చేశామన్నారు. ముస్లింల చిరకాల కోరిక అయిన హజ్ యాత్రకు తాను కూడా పాలుపంచుకోవాలనే ఉద్దేశ్యంతో దేశంలో ఏ ఎమ్మెల్యే చేయనంతగా హాజ్‌కు వెళ్లే ముస్లింలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు అందించి సుమారు 50 మందిని మక్కా యాత్రకు పంపించి ఆ పుణ్యంలో పాలుపంచుకున్నానన్నారు. గురజాల నియోజకవర్గంలో మనం మొదలు పెట్టిన తరువాత 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అజెండాలో హజ్ యాత్రకు రూ.లక్ష ప్రకటించడం ఆనందంగా ఉందన్నారు. ఇక నుంచి హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.లక్ష, తన తరుపున రూ.లక్ష అందిస్తామన్నారు. పార్టీలకతీతంగా ముస్లింలు ఐకమత్యంగా ఉండాలని, తనను మీలో ఒకరిగా ఆదరించాలని ఎమ్మెల్యే యరపతినేని కోరారు. అనంతరం ముఫ్తీ మహ్మద్ మౌలానా నమాజ్ చదివించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు షేక్ బాబావలి, జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, పట్టణ ఉపాధ్యక్షుడు షేక్ ముజీబ్, కార్ సైద, బాషా, ఫరీద్ మేస్త్రి, ఖాదర్‌వలి, సయ్యద్ ఇర్షాద్, డాక్టర్ వలి, సర్దార్, వాచర్ బుడే, అబ్దుల్ గని, షేక్ రజాక్ సోఫి, మోమిన్ గని, ఇమ్రాన్, పఠాన్ ఖాసీం, కొట్టు బాషా, ముస్తఫా, నాగూర్, షేక్ జిలాని, షేక్ జమాల్, ఇంతియాజ్, షఫి, పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, పట్టణ అధ్యక్షుడు పిల్లి చెన్నారావు, మార్కెట్‌యార్డు చైర్మన్ తురకా వీరస్వామి, పాండురంగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# భార్య బంధువులతో భర్త పై దాడి,దాడిలో మృతి చెందిన భర్త

**వట్టిచెరుకూరు (ప్రత్తిపాడు), మార్చి 21, ప్రభాతవార్త :** ఓ ఇల్లాలు భర్తపై తన సమీప బంధువులతో దాడి చేయించడంతో అతడు మృతి చెందిన సంఘటన ప్రత్తిపాడు మండలంలోని ఈదులపాలెం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక సీఐ జి.శ్రీనివాసరావు తెలిపిన వివరాలు మేరకు..గుంటూరు జిల్లా, పొన్నూరు నియోజకవర్గం, పొన్నూరు పట్టణానికి చెందిన తన్నీరు వెంకటేశ్వరరావు (32)కు ఆరేళ్ల క్రిందట గుంటూరు శివారు దాసరిపాలెం ప్రాంతానికి చెందిన తిరుపతమ్మతో పరిచయం ఏర్పడి ఆ పరిచయంతోనే ఇరువురు కలిసి సహజీవనం చేస్తున్నారు. వీరికి ఐదేళ్ల పాప ఉంది. తిరుపతమ్మకు గతంలో వేరే వ్యక్తితో వివాహం జరిగింది. ఆ దంపతులకు ఒక కుమారుడు కలిగాడు. తిరుపతమ్మ మొదటి భర్తతో విడిపోయిన తరువాత వెంకటేశ్వరరావు తో పరిచయం ఏర్పడింది. ఏ ఊరు కలిసి సహజీవనం చేస్తున్నారు. కొంతకాలంగా మృతుడు మద్యానికి బానిసై భార్యను వేధింపులకు గురిచేస్తున్నాడు. వేధింపులకు గురిచేస్తున్న విషయాన్ని తిరుపతమ్మ తమ బంధువులకు వివరించింది. దీనితో కోపగించిన బంధువులు మృతుని భార్యతో కలిసి మద్యంమత్తులో ఉన్న వెంకటేశ్వరరావు వద్దకువెళ్లి తీవ్రంగా దాడిచేసి కొట్టారు. ఈ దాడిలో భర్త అక్కడే మృతి చెంద డంతో అంతాకలిసి గుట్టుచప్పుడు కాకుండా మృతదేహన్ని గోనె సంచిలో మూటగట్టి దానికి 20 కిలోల బండరాయిని కట్టి ప్రత్తి పాడు మండలం ఈదులపాలెం



గ్రామ పరిధిలో ఉన్న చెరువులో పడేసి మిన్నకున్నారు. రెండు రోజులు తర్వాత చెరువులో మృతదేహం పైకి తేలడంతో విషయం బయటకు వచ్చింది. గ్రామ వీఆర్వో రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదుచేశారు. ప్రత్తిపాడు పోలీసులు మృత దేహానికి పంచనామా చేయించి గుంటూరు మార్చురీకి తరలించారు. స్థానిక సీఐ ఈ హత్య కేసును లోతుగా విచారణ చేపట్టడంతో అసలు విషయం బయటపడింది. అనంతరం డాగ్ స్క్వాడ్ తో పరిశీలన, తనిఖీ చేయించారు. నిందితులైన తిరుపతమ్మ, ఆమె తల్లి, అక్క, బావ లపై కేసు నమోదు చేశారు.

# మ్యాథ్ వర్క్స్ ప్రాంగణ ఎంపికలో ఆర్‌విఆర్ జెసి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థికి ఉద్యోగం

**గుంటూరు విద్య మార్చి 21 ప్రభాతవార్త :** ఇటీవల తమ కళాశాలలో అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన మ్యాథ్‌వర్క్స్ సంస్థ నిర్వహించిన ప్రాంగణ



నియామకంలో డేటా సైన్స్ విభాగానికి చెందిన బండారు సాయి సిద్ధేశ్వర్ రూ. 21 లక్షల భారీ ప్యాకేజీతో అసోసియేట్ ఇంజనీర్‌గా ప్రతిష్టాత్మక ఉద్యోగాన్ని సాధించడం కళాశాలకు గర్వకారణమని, అంతేకాకుండా ఇంటర్న్‌షిప్ కాలంలోనే నెలకు రూ. 58,000 స్టైపెండ్ పొందడం విద్యార్థి ప్రతిభకు నిదర్శనమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్ మరియు డా. జగదీష్ కె. మద్దినేని హర్షం వ్యక్తం చేసారు.

ఈ సందర్భంగా ఉద్యోగం సాధించిన విద్యార్థిని ది.21032026 న శనివారం నాడు కళాశాల సిబ్బంది అభినందించారు.తమ కళాశాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సాంకేతిక విద్యతో పాటు పరిశ్రమల అవసరాలకు సరిపోయే విధంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం వల్లే విద్యార్థులు ఈ స్థాయిలో అవకాశాలను అందిపుచ్చు కుంటున్నారని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ ఆర్ డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాసరావు, ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ అధికారులు శ్రీ సి.హెచ్. శ్రీనివాసరావు, డా.కె. సురేష్ బాబు, కళాశాల డేటా సైన్స్ విభాగాధిపతి డా. ఎమ్.వి.పి. చంద్రశేఖర్ రావు, వివిధ శాఖల విభాగాధిపతులు, ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జ్‌లు విద్యార్థిని అభినందించారు.

# యుటిఎఫ్ ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరణ

**నరసరావుపేట టౌన్, మార్చి 21 ప్రభాతవార్త :** ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం రణభేరి3 పేరిట ఈ 24 న పల్నాడు జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ఒక్క రోజు నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ పల్నాడు జిల్లా నాయకులు అప్పారి అని కొనియాడారు. మోహనరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 2 ఏళ్ళు కావొస్తున్నా ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు గురించి పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక



ప్రధాన కార్యదర్శి మద్దుకూరి మోహనరావు పిలుపు నిచ్చారు. ఈ మేరకు శనివారం నరసరావుపేట లోని యుటిఎఫ్ పల్నాడు జిల్లా కార్యాలయంలో రణభేరి3 కరపత్రాలను యుటిఎఫ్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ముందుగా యుటిఎఫ్ పూర్వ నాయకులు అప్పారి వెంకటస్వామి 26 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం, విద్యా వ్యవస్థ ప్రగతి కోసం 12 ఏళ్ల ఉద్యోగ జీవితాన్ని త్యాగం చేసిన సంఖ్యలో హాజరై కావాలని అన్నారు. 29 శాతం ఐ.ఆర్ ప్రకటించాలని పెండింగ్ డిఏ లు విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం.రామాంజనేయులు, ఎన్. సుందరరావు,టి.వెంకటేశ్వర్లు, డి.కోటేశ్వరరావు, జి.వెంకటేశ్వరరావు, ఎల్. పూర్ణ చంద్రరావు,ఓ.కోటేశ్వరరావు, ఎన్.లింగారావు, కొత్తపల్లి రవి, కె.నాగేశ్వర్ నాయక్, డిఎన్ఎస్ మూర్తి,ఎం.సురేష్, ఎం.బ్రహ్మ, ఎన్.కిరణ్, టి.నాగరాజు, కె.రాఘవయ్య,ఎం.శివారెడ్డి, ఎస్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో రంజాన్

**పిడుగురాళ్ల, మార్చి 21 ప్రభాతవార్త:** పిడుగురాళ్ల పట్టణంలోని అంజుమన్ కమిటి అధ్యక్షుడు ఎండి ఉస్మాన్ మేస్త్రి ఆధ్వర్యాన వేలాది మంది ముస్లింలు జానపాడు రోడ్డులోని ఈద్గా వద్ద రంజాన్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉస్మాన్ మేస్త్రి మాట్లాడుతూ పవిత్ర గ్రంథ అవతరణ రంజాన్ మాసంలోనే అల్లాహ్



మానవాళి మార్గదర్శకం కోసం పవిత్ర ఖురాన్‌ను భూమిపై అవతరింపజేశారన్నారు. నెల రోజులు ఉపవాస దీక్ష పాటిస్తూ రంజాన్ మాసంలో అన్న పానియాలకు దూరంగా ఉంటూ ఆత్మ నిగ్రహాన్ని పెంపొందించుకోవాలన్నారు. రంజాన్ మాసంలో పేదలకు దానం చేయాలన్నారు. ఈద్ నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. ఈద్గాలో టెంట్లు, కార్పెట్లు, కూలర్లు, మంచినీటి వసతి కల్పించిన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల పట్టణ అంజుమన్ కమిటి అధ్యక్షుడు ఎండి ఉస్మాన్ మేస్త్రి, సెక్రటరీ షేక్ మస్తాన్‌వలి, ట్రెజరర్ పఠాన్ మాభు, పిడుగురాళ్ల మార్కెట్‌యార్డు చైర్మన్ ఎండి గఫార్, ముఫ్తి అబ్దుల్ ఖాదర్ హసాబ్ అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వానికి ప్రతీక రంజాన్

**-కేంద్రమంత్రి పెమ్మసానితో కలిసి ప్రత్యేకప్రార్థనలో పాల్గొన్న గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు, మార్చి 21,ప్రభాతవార్త :** రంజాన్ పండుగ పరస్పర గౌరవం, సహకారం, దాతృత్వానికి ప్రతీక అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా



శనివారం గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ కు కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. తొలుత గుంటూరు నగరంలోని ఉర్దూ బాలుర హైస్కూల్ వద్ద ఏర్పాటు చేసిన ఈద్గాలో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వమానవాళి సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాహ్ ను ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ముస్లిం కళాశాల వద్ద కేంద్రసహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి ప్రత్యేక నమాజ్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. రంజాన్ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు తీసుకురావాలని ఆకాంక్షించారు. తనకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే నసీర్ ధన్యవాదాలు తెలిపారు.

# కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

**గుంటూరు క్రైమ్, మార్చి21,ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా వ్యాప్తంగా పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించే మసీదులు,ఈద్గాలు,ప్రార్థనా మందిరాల వద్ద గుంటూరు జిల్లా పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు జిల్లా అంతటా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, అన్ని కీలక ప్రాంతాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు .ముఖ్యంగా మసీదులు,ఈద్గాలు, జనసమ్మర్థం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు.ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టారు.వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్‌కు ప్రత్యేక ప్రదేశాలు కేటాయించి, ట్రాఫిక్ సిబ్బంది నిరంతరం మార్గదర్శకాలు అందించారు.సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసి, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై ప్రత్యేకంగా గమనిక పెట్టారు. అవసరమైతే డ్రోన్ కెమెరాల వినియోగం ద్వారా కూడా పర్యవేక్షణ చేపట్టారు.అత్యవసర సేవల కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు ఎటువంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే స్పందించేలా చర్యలు తీసుకున్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేస్తూ మత పెద్దలు, నిర్వాహకులతో సమన్వయం చేశారు.

# ఏప్రిల్ 4, 5 తేదీల్లో ఏఐకేఎంఎస్ జాతీయ జనరల్ కౌన్సిల్

**గురజాల, మార్చి 21 ప్రభాతవార్త :** గుంటూరులో ఏప్రిల్ 4, 5 తేదీల్లో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యాన జాతీయ జనరల్ కౌన్సిల్ సమావేశం దేశంలో గ్యాస్ ధరలు పెరిగిపోయాయన్నారు. మోదీ ప్రభుత్వం సంక్షోభాన్ని నివారించడంలో విఫలమైందన్నారు. అమెరికాతో భారత ప్రభుత్వం చేసుకున్న వాణిజ్య ఒప్పందంతో వ్యవసాయ



జరుగుతుందని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గనిరాజు అన్నారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని కామ్రేడ్ నందనం వెంకట్రావు కాలనీలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గనిరాజు మాట్లాడుతూ అంతర్జాతీయంగా, జాతీయంగా అనేక పరిణామాలు జరిగాయని, ప్రధానంగా అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాలపై పెత్తనాన్ని, దురాక్రమణ దాడులను కొనసాగిస్తుందన్నారు. యుద్ధం కారణంగా చమురు రవాణా సంక్షోభంలో పడిందని, రంగంతోపాటు పాడి, ఆక్వా రంగాలు పూర్తిగా సంక్షోభంలో కూరుకుపోతాయన్నారు. ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జనరల్ కౌన్సిల్‌కు ఆంధ్ర, తెలంగాణ, మహారాష్ట్ర, ఒరిస్సాతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని, వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీను, కత్తి జానమ్మ, వెంకాయమ్మ, ఆదిలక్ష్మి, భూలక్ష్మి, నాగమణి, శివ, దాసు, నాగేంద్రం, రెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దేవాంశ్ జన్మదినం సందర్భంగా ఆలయంలో పూజలు

**కారంపూడి, మార్చి 21 ప్రభాతవార్త:** సీఎం చంద్రబాబు మనవడు, నారా లోకేష్ తనయుడు నారా దేవాంశ్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పెదకొదమగుండ్ల వెంకటేశ్వరస్వామి ఆలయంలో



మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ల సురేష్‌యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు టీడీపీ నేతలకు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య మాట్లాడుతూ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేవాంశ్ నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోల్నేడి శ్రీనివాసరావు, మాజీ మండల అధ్యక్షుడు చప్పిడి రాము, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జానీ, గడిపూడి రామకృష్ణ, కందిమళ్ల లక్ష్మయ్య, దోర్నాల బ్రహ్మారెడ్డి, యరగూరి మల్లికార్జున, బోల్నేడి కోటేశ్వరరావు, కోదాటి ప్రభాకర్, బాలయ్య పాల్గొన్నారు.

# ఉల్లాసంగా గాయత్రీ మహిళా సంగీత సన్మండలి 29వ వార్షికోత్సవ వేడుకలు

**గుంటూరు కల్చరల్,మార్చి 21,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని శ్రీపద్మావతి గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నయ్య కళావేదికగా శని,ఆదివారాలు రెండురోజులపాటు 29వ వార్షిక వేడుకలు (నవ వింశతి)



నిర్వహిస్తున్న క్రమంలో మొదటి రోజు డాక్టర్ పాల్ఘాట్ ఆర్.రాంప్రసాద్,చెన్నై వారి శాస్త్రీయ సంగీత కచేరి సంగీతాభిమానులను అలరించింది.త్యాగరాజ కృతులతో పాటు అనేక వాగ్గేయకార కీర్తనలను శ్రావ్యంగా గానం చేశారు.వీరికి వయోలిన్‌పై తిర్పురై కార్తిక్,చెన్నై,మృదంగంపై బుర్ర శ్రీరామ్ చెన్నై,ఘటంపై మార్టూరు హరిబాబు,గుంటూరు వారు చక్కటి వాయిద్య సహకారాన్ని అందించారు.తొలుత కార్యక్రమాలను న్యూరాలజిస్ట్ డాక్టర్ ఎస్.ఎస్.హరిత, సంస్థవారు,ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య,సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా శేషురాణి మాట్లాడుతూ ఆదివారం వార్షికోత్సవ సభ,డాక్టర్ పి.వి.రాఘవశర్మ చే ప్రత్యేక సంచిక ఆవిష్కరణ జరుగుతాయన్నారు.శాస్త్రీయ సంగీత విద్వాంసురాలు పెరవలి నాగలక్ష్మీ మహతికి గాయత్రీ మహిళా సంగీత సన్మండలి వారు స్వర్ణ పతక ప్రధానం చేస్తారని తెలిపారు.న్యూరాలజిస్టు డాక్టర్ పి.విజయకు విశేష సన్మానం ఉంటుందని తెలిపారు.అనంతరం పెరవలి నాగలక్ష్మీ మహతీ శాస్త్రీయ సంగీత గాత్ర కచేరి జరుగుతుందన్నారు.గాయత్రీ మహిళా సంగీత సన్మండలి కార్యవర్గం ఉపాధ్యక్షులు డాక్టర్ రాజరాజేశ్వరీ,పాటిబండ లలిత,మాధవపెద్ది విజయలక్ష్మీ,కార్యదర్శి ఏ.వి. మంగాదేవి, కోశాధికారి ఎం.విజయలక్ష్మీ తదితరులు కళాకారులను,అతిథులను సత్కరించారు.

# తులసి సీడ్స్" ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు

**గుంటూరు క్రైమ్,మార్చి21,ప్రభాతవార్త:** గుంటూరు జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న పోలీస్ సిబ్బంది పిల్లలు చదువులో ప్రతిభ కనబరిచిన వారిని ప్రోత్సహించేందుకు "తులసి సీడ్స్" సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించబడుతుంది.దీనిలో భాగంగా సోమవారం సాయంత్రం 5:00 గంటలకు,గుంటూరు స్థానిక పోలీస్ కళ్యాణ మండపంలో ప్రతిభావంతులకు ఈ ప్రతిభా పురస్కారాలు అందించడం జరుగుతుంది.ఈ సందర్భంగా గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్, ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బంది పిల్లలకు నగదు బహుమతులు అందజేయబడతాయి.ఈ పురస్కారాలను "తులసి సీడ్స్" సంస్థ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు,మేనేజింగ్ డైరెక్టర్ యోగిష్ చంద్ర,గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, అదనపు ఎస్పీల చేతుల మీదుగా ప్రదానం చేయనున్నట్లు ఎస్పీ కార్యాలయం వెల్లడించింది.ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ సిబ్బంది పిల్లల విద్యాభివృద్ధికి ప్రోత్సాహం లభించడమే కాకుండా, మరింత మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచేందుకు ప్రేరణ పొందుతారని అధికారులు తెలిపారు.

# బొప్పూడి నక్షత్రవనంలో మొక్కలు నాటిన హైకోర్టు న్యాయమూర్తి

**చిలకలూరిపేట, మార్చి 21, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం ద్వారానే భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించగలమని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి బొప్పూడి కృష్ణమోహన్ పేర్కొన్నారు. శనివారం చిలకలూరిపేట మండలం బొప్పూడి గ్రామంలోని .."నక్షత్ర వనము"..ను ఆయన తన సతీమణితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా నక్షత్ర వనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్వగ్రామంపై



మమకారంతో పాటు, పర్యావరణం పట్ల ఇక్కడి ప్రజలు చూపుతున్న శ్రద్ధ అభినందనీయమని కొనియాడారు. నక్షత్ర వనం వంటి ఆధ్యాత్మిక మరియు పర్యావరణ మేళవింపు ఉన్న ప్రాంతాలు మానసిక ప్రశాంతతకు ఎంతో దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

# క్రోసూరులో మండల సర్వసభ్య సమావేశం నిర్వహణ

**క్రోసూరు( మార్చి 21 ప్రభాతవార్త )**

క్రోసూరు మండల పరిషత్ కార్యాలయంలో ఈరోజు మండల సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వహించబడింది. మండల పరిషత్ అధ్యక్షులు శ్రీ



పెరుమాళ్ళపల్లి కోటయ్య గారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, ।దిదీళీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు తమ తమ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. అలాగే మండల అభివృద్ధి కార్యక్రమాలపై చర్చలు జరిపి, భవిష్యత్ కార్యాచరణపై సూచనలు చేశారు.ఈ సమావేశానికి గౌరవ జడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు మరియు సర్పంచులు హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు. మండల అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలు ఈ సమావేశంలో చర్చించబడ్డాయి.

# లక్షలాది మంది పౌరులకు ఓటుహక్కు లేకుండా చేస్తున్న కేంద్ర ఎన్నికల సంఘం

**గుంటూరు కల్చరల్,మార్చి 21,ప్రభాతవార్త :** వయోజన ఓటుహక్కు ప్రాతిపదికన పౌరులందరూ ఓటర్ జాబితాల్లో ఉండేటట్లు చూడవలసిన బాధ్యత భారత ఎన్నికల సంఘంపై ఉందని అదే ఈసిఐ నైతిక బాధ్యత అని అవగాహన సంస్థ తెలియజేస్తుంది."సర్" అమలైన రాష్ట్రాల్లో పరిశీలిస్తే సగటు 10శాతం ఓటర్లకు ఓటర్ల జాబితాలో స్థానం లభించలేదని అర్థం అవుతుందని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.

# సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**చిలకలూరిపేట, మార్చి 21, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న శిలీ సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ నిని ఏడుకొండలు తెలిపారు. చిలకలూరిపేట మండలం దండమూడి లోని ఎస్సీ, ఎస్టీ కాలనీలో ఉచితంగా ఇంటి పై బిగిస్తున్న సోలార్ పలకలను ఆయన పరిశీలించారు. ప్రతి ఒక్క వినియోగదారుడు ఈ పథకాన్ని వినియోగించుకోవాలన్నారు.



కార్యక్రమంలో రిని కోటేశ్వరరావు ,సోలార్ కనెక్షన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో ఘనంగా రంజాన్ వేడుకలు

**చిలకలూరిపేట, మార్చి 21, ప్రభాతవార్త:** పట్టణంలో రంజాన్ (ఈద్‌ఉల్‌ఫితర్) పండుగ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరిగాయి. నెల రోజుల పాటు క్రమశిక్షణతో పాటించిన ఉపవాస దీక్షలు విరమిస్తూ, ముస్లిం సోదరులు



శనివారం ఉదయం స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) నిర్వహించారు.

ప్రార్థనల కోలాహలం పండుగను పురస్కరించుకుని తెల్లవారుజాము నుంచే ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి, అత్తరు సువాసనల మధ్య భారీగా ఈద్గాకు చేరుకున్నారు. చిలకలూరిపేట పరిసర ప్రాంతాల నుండి వేలాది మంది తరలిరావడంతో ఈద్గా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. మతగురువుల నేతృత్వంలో సామూహిక నమాజ్ నిర్వహించి, దేశ సౌభాగ్యం కోసం, శాంతి కోసం ప్రత్యేక దువా చేశారు.శుభాకాంక్షల వెల్లు వనమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని "ఈద్ ముబారక్" అంటూ ప్రేమపూర్వకంగా పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఈ వేడుకల్లో పాల్గొని ఐక్యతను చాటారు. హిందూ సోదరులు కూడా ముస్లిం మిత్రులకు శుభాకాంక్షలు తెలపడంతో పట్టణంలో మతసామరస్యం వెల్లివిరిసింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అంజుమన్ కమిటీ సభ్యులు అన్ని సదుపాయాలు సమకూర్చారు.

# రంజాన్ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట,మార్చి21 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రకాష్ నగర్ ఈద్గా మైదానంలో నిర్వహించిన రంజాన్ ప్రత్యేక ప్రార్థనలలో వైఎస్ఆర్సిపి పలనాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. మైనార్టీ సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులకు ఆలింగనం



చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మసీదు ఆవరణలో దానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ప్రతి ఏడాది రంజాన్ పర్వదినం రోజున ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొనటం సాంప్రదాయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి రంజాన్ జరుపుకోవడం సంతోషం అన్నారు. ప్రపంచంలోనే పలు దేశాల్లో రంజాన్ పర్వదినం వేడుకగా జరుగుతుందన్నారు. రంజాన్ పర్వదినం ఓపికను, సహనాన్ని, ప్రేమను పంచుతుందన్నారు. వైయస్సార్సీపి కి మైనార్టీ సోదరులు అండగా నిలిచారన్నారు. వారి కుటుంబాల సంక్షేమానికి అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఖా జావలి మాస్టారు, కరీముల్లా, ఖాదర్ బాషా,మైనార్టీ సెల్ నాయకులు పాల్గొన్నారు

# నూతన ప్రారంభంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మార్చి 21, ప్రభాతవార్త:** చిలకలూరిపేట పట్టణంలో మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ మద్ది అప్పారావు నూతన షాప్ సూర్య స్టీల్ మెటల్ ఎంపోరియంను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈసందర్భంగా యాజ మాన్యాన్ని దుశ్శాలు వాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.



# బాపట్ల జిల్లా వార్త



## రెడ్డి సేవామిత్ర ద్వారా ఆర్థికసాయం అందజేత

**కర్లపాలెం. మార్చి 21. ప్రభాతవార్త:** కర్లపాలెం మండలం పెదపులుగు వారిపాలెం సర్పంచ్ అక్కల శ్రీనివాసరెడ్డి కుమార్తె అనారోగ్యంతో బాధపడుతుంది. విషయం తెలుసుకున్న రెడ్డి సేవా మిత్ర సభ్యులు ఆమె ఆపరేషన్ నిమిత్తం రూ. 25,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సేవా మిత్ర అధ్యక్షులు నంగు గోవర్ధనరెడ్డి, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, పి.చంద్రశేఖర్ రెడ్డి, కోశాధికారి అట్ల హరిబాబురెడ్డి, సెక్రటరీ ఏట్ర ప్రసాదరెడ్డి, గౌరవాధ్యక్షులు చీరాల శ్రీనివాసరెడ్డి, జయభారత్ రెడ్డి, అట్ల శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు...



## రంజాన్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేసిన ముస్లిం సోదరులు

**కర్లపాలెం. మార్చి 21. ప్రభాతవార్త:** కర్లపాలెం మండలంలో రంజాన్ పర్వదిన సందర్భంగా ఆయా గ్రామాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు పాల్గొన్నారు. మండల పరిధిలోని కర్లపాలెం గణపవరం నాగరాజు పాలెం పేరలి యాజలి తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్ ముబారక్ అంటూ సంతోషాన్ని వ్యక్తపరిచారు. పవిత్రమైన రంజాన్ పర్వదినం సందర్భంగా కర్లపాలెం దండుబాట లోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు.



# ప్రశాంతంగా రంజాన్ ప్రార్ధనలు

**తీర ప్రాంతాల్లో పోలీసుల డ్రోన్ నిఘా -సముద్ర స్నానాలకు వచ్చే యాత్రికులపై ప్రత్యేక దృష్టి -సూర్యలంక, వాడరేవు బీచ్‌ల్లో పటిష్ట బందోబస్తు**

**బాపట్ల.మార్చి 21, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా రంజాన్ పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులు శనివారం పవిత్ర ప్రార్థనలను అత్యంత ప్రశాంత వాతావరణంలో జరుపుకున్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ పటిష్టమైన భద్రతా



ఏర్పాట్లు పర్యవేక్షించారు. ప్రార్థనా స్థలాల వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడమే కాకుండా, డ్రోన్ కెమెరాల ద్వారా పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించారు.

**బీచ్‌లకు పోటెత్తనున్న యాత్రికులు.. పోలీసుల అలర్ట్!**

నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు ముగిసిన అనంతరం, ముస్లిం సోదర సోదరీమణులు సముద్ర స్నానాల కోసం తీర ప్రాంతాలకు విచ్చేసే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా ఆదివారం సెలవు దినం కావడంతో పర్యాటకుల రద్దీ భారీగా ఉండే అవకాశం ఉందని, దీనికి అనుగుణంగా సూర్యలంక, చీరాల వాడరేవు, రామాపురం బీచ్‌ల వద్ద భద్రతను కట్టుదిట్టం చేయాలని అధికారులను ఆదేశించారు.



**ఎస్పీ జారీ చేసిన కీలక ఆదేశాలు:**

డ్రోన్ నిఘా: సముద్ర తీర ప్రాంతాల్లో డ్రోన్ల ద్వారా గాలింపు చర్యలు చేపట్టాలన్నారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణ: వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేయాలనీ సూచించారు.

అప్రమత్తత: పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ (మైకుల) ద్వారా యాత్రికులకు నిరంతరం సూచనలు అందించాలన్నారు. ప్రమాదకరమైన చోట్ల ప్రజలకు అర్థమయ్యే రీతిలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్క అధికారి క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ఆదేశించారు.

# రేపల్లెలో 23న పిజిఆర్ఎస్ : జిల్లా కలెక్టర్

**రేపల్లె, మార్చి 21, ప్రభాతవార్త:** రెవెన్యూ డివిజన్ కేంద్రమైన రేపల్లెలో సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ శనివారం ప్రకటించారు. పట్టణంలోని శ్రీ పత్తిపాటి సీతారామయోగిని, శ్రీమతి పాలాటి రాజ్యలక్ష్మి స్మారక కళ్యాణ మండపంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నందున జిల్లా కేంద్రంలోని బాపట్ల కలెక్టర్ కార్యాలయానికి అర్జీలు సమర్పించేందుకు ఎవరూ రావద్దని ఆయన పేర్కొన్నారు. రేపల్లె పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొంటారని అన్ని సమస్యలపై సమీక్షిస్తామని డాక్టర్ వినోద్‌కుమార్ తెలియజేశారు. ప్రజల నుంచి సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పిజిఆర్ఎస్‌లో అంద జేసిన అర్జీలు పరిష్కారం కాకపోతే పూర్తి సమాచారం తెసుకునేందుకు 1100 ఫోన్ నెంబరుకు సంప్రదించాలని ఆయన సూచించారు. మీకోసం యాప్ గవర్నమెంట్ ఇన్ వెబ్సైట్‌లో సమస్యలకు సంబంధించిన అర్జీలను నమోదు చేసుకునే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.



# రూ.7.44 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**భట్టి ప్రోలు(రేపల్లె), మార్చి 21, ప్రభాతవార్త:** భట్టి ప్రోలు మండలానికి చెందిన 14 మంది లబ్ధిదారులకు రూ.7 లక్షల 44 వేల 947 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



పంపిణీ చేశారు. కోనేటిపురంకు చెందిన దీవి కృష్ణమాచార్యులుకు రూ.లక్షా 40 వేలు, వి.శివకుమార్‌కు రూ.84,258, మురళీ సునందకుమార్ గౌడ్‌కు రూ.24,850, భట్టిప్రోలుకు చెందిన వై.మురళికృష్ణకు రూ.89,117, పసుపులేటి జయప్రదకు రూ.20,795, వెల్లటూరుకు చెందిన పిన్నమనేని రత్నకుమార్‌కు రూ.30 వేలు, కొక్కిలగడ్డ శిరీషకు రూ.32,028, ఎదపులివర్రుకు చెందిన కె.రామకృష్ణ ప్రసాద్‌కు రూ.లక్షా 52 వేల 189, మల్లిపెద్ది వెంకటసుబ్బారావుకు రూ.20 వేలు, ఓలేరుకు చెందిన ఎన్.రజనీకుమారికి రూ.80,236, వి.లక్ష్మీకుమారికి రూ.20 వేలు, పల్లెకోనకు చెందిన బి.కీర్తనకు రూ.16 వేలు, కె.జస్వంతికకు రూ.21,974, ఐలవరంకు చెందిన పంచుమర్తి దీప్తికి రూ.13,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ గొట్టిపాటి జయవెంకట పూర్ణకుమారి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, భట్టి ప్రోలు పిఎసిఎస్ ఛైర్మన్ పరుచూరి రమేష్, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్యశ్రీనివాసరావు, నూతక్కి దినకర్‌బాబు, పల్లెకోన మాజీ సర్పంచ్ రాయన ప్రసాదరావు, అనగాని ఏడుకొండలు, మాచర్ల నాగరాజు, గుర్రం నాగబాబు పాల్గొన్నారు.

# గ్యాస్‌కు ధర పెంచితే చర్యలు..!

**- జిల్లాలో సిలిండర్ల కొరత లేదు: డీఎస్ఓ జమీర్ బాషా - అధిక ధరలు వసూలు చేస్తే 1955 చట్టం ప్రకారం చర్యలు**

**బాపట్ల,మార్చి21. ప్రభాతవార్త:** జిల్లాలో గ్యాస్ సిలిండర్ల సరఫరాపై వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఎక్కడా కొరత లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకున్నామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి (డీఎస్ఓ) ఆర్. జమీర్ బాషా తెలిపారు. స్థానిక కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ గ్యాస్ ఏజెన్సీలు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఒక్క రూపాయి ఎక్కువ వసూలు చేసినా సహించేది లేదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే ఏజెన్సీలపై నిత్యావసర వస్తువుల చట్టం 1955 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.



**తనిఖీలు ముమ్మరం.. నిల్వలు పుష్కలం**

జిల్లాలోని 27 గ్యాస్ ఏజెన్సీల పరిధిలో ప్రస్తుతం 5,377 సిలిండర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. నిల్వలపై నిరంతరం నిఘా ఉంచామని, తహశీల్దార్లు, సీఎస్ డీటీలు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. సిలిండర్ల బరువు తగ్గినా లేదా బ్లాక్ మార్కెట్‌కు తరలించినా కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

**బుకింగ్‌పై స్పష్టత.. అపోహలు వద్దు**

గ్యాస్ కొరత వస్తుందనే భయంతో వినియోగదారులు వెంటవెంటనే బుకింగ్ చేయడానికి ప్రయత్నించ వద్దన్నారు.

పట్టణ ప్రాంతాల్లో: 25 రోజుల తర్వాతే బుకింగ్‌కు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారుగ్రామీణ ప్రాంతాల్లో: 45 రోజుల గడువు తర్వాతే వెబ్ పోర్టల్ అనుమతిస్తుందన్నారు. బుక్ చేసిన 7 రోజుల్లోగా సిలిండర్ డెలివరీ అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

**గృహ అవసరాల సిలిండర్లు పక్కదారి పడితే..**

డొమెస్టిక్ సిలిండర్లను (14.2 కిలోలు) వాణిజ్య అవసరాలకు వినియోగించడం చట్టరీత్యా నేరమన్నారు. జిల్లా కలెక్టరేట్ మరియు డివిజనల్ స్థాయిల్లో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశామని, ప్రజలకు ఏవైనా సందేహాలున్నా లేదా ఫిర్యాదులు ఉన్నా 94932 47765 నంబర్‌కు సంప్రదించాలని కోరారు. సంక్షేమ వసతి గృహాలు, అత్యవసర సేవలకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి ఆటంకాలు ఉండవని ఆయన స్పష్టం చేశారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ ప్రార్ధనలు

**రేపల్లె, మార్చి 21, ప్రభాతవార్త:** రేపల్లె పట్టణం, రూరల్, భట్టిప్రోలు మండలాల్లోని ముస్లిం సోదరులు శనివారం రంజాన్ పర్వదినాన్ని అత్యంత వైభవంగా జరుపుకున్నారు.



భక్తి శ్రద్ధలతో ఈద్గాల వద్దకు చేరిని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం సామూహిక ప్రార్ధనలలో అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. పరస్పరం ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఖురాన్ ఆవిర్భావం గురించి ముస్లిం పెద్దలు వివరించారు. అల్లాహ్ ప్రత్యక్ష వాణిగా ఖురాన్‌ను విశ్వసిస్తుంటామని తెలిపారు. భట్టి ప్రోలు, అద్దేపల్లి, వేమవరం, పల్లెకోన, వెల్లటూరు, ఐలవరం, రేవల్లె, ఒల్డుటౌన్, కైతేవల్లి ఇస్లాంపూర్, ఉయ్యూరువారిపాలెం, బేతపూడి ప్రాంతాలకు చెందిన ముస్లిం సోదరులు ఈద్గాల వద్దకు ర్యాలీగా చేరుకుని గురువుల సూచన ప్రకారం ప్రార్ధనలు చేసి అల్లాహ్‌ను ఆరాధించారు. ఈద్గాల నుండి ఇంటికి బయల్దేరిన ముస్లిం సోదరులు రహదారి మార్గంలో కనిపించిన పేదలకు దానధర్మాలు చేశారు.

## సిఆర్‌డిఎ కమిషనర్ బదిలీ తగదు

**భట్టిప్రోలు(రేపల్లె), మార్చి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సిఆర్‌డిఎ కమిషనర్ కన్నబాబును బదిలీ చేయడం అన్యాయమని అమరావతి ఉద్యమ నేత, కాపు పొలిటికల్ జెఎసి ఛైర్మన్ వేల్పూరి శ్రీనివాసరావు అన్నారు. శనివారం భట్టిప్రోలులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజధాని నిర్మాణ పనులను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న కన్నబాబును 14 నెలల్లోనే బదిలీ చేయడం తగదని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిలకు లేఖలు పంపినట్లు ఆయన చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి బినామీ కంపెనీలు పేరు పొందిన మేఘా, షర్డీసాయి కంపెనీలకు వేల కోట్ల రూపాయల విలువైన బిల్లులు, వందలాది ఎకరాల భూమిని ఇచ్చిన అధికారులను బదిలీ చేయకపోవడం విచారకరమన్నారు. బినామీ కంపెనీలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ విధంగా ఉత్తమ కంపెనీలుగా మారాయని ఆయన ప్రశ్నించారు. అధికారుల మనోభావాలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం దురదృష్టకరమన్నారు. గత ప్రభుత్వంలో జగన్‌కు సన్నిహితులుగా కొనసాగిన వారిపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వేల్పూరి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.



## నిందితులకు శిక్ష పడితేనే బాధితులకు న్యాయం : జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్

**బాపట్ల, మార్చి 21. ప్రభాతవార్త:** నేరం చేసిన నిందితులకు న్యాయ స్థానాల్లో కఠినమైన శిక్షలు పడినప్పుడే బాధితులకు నిజమైన న్యాయం చేకూరుతుందని బాపట్ల జిల్లా ఎస్పీ



బి.ఉమామహేశ్వర్ తెలిపారు. శనివారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం నుంచి జిల్లాలోని పోలీస్ అధికారులతో వర్చువల్ విధానంలోనూ, కోర్టు కానిస్టేబుళ్లతో ప్రత్యక్షంగానూ ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో కోర్టు మానిటరింగ్ వ్యవస్థ పనితీరుపై ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో కోర్టు వ్యవహారాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు మానిటరింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. కోర్టులు, పోలీస్ స్టేషన్ల మధ్య సమన్వయకర్తలుగా కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా చార్జ్ షీట్ దాఖలు చేసిన వెంటనే కేసు నంబర్లు పొందాలన్నారు. సమన్లు, వారెంట్లను సకాలంలో సర్వ్ చేయడంలో జాప్యం జరగకూడదన్నారు. సాక్షులను కోర్టుకు హాజరు పరిచి, వారు ధైర్యంగా వాంగ్మూలం ఇచ్చేలా తర్ఫీదునివ్వాలి .ట్రయల్ వివరాలను సి సి టి ఎన్ ఎస్ లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తూ, మంత్లీ కోర్టు క్యాలెండర్‌ను అనుసరించాలన్నారు .తీవ్రమైన కేసులపై ప్రత్యేక నిఘామర్డర్, రేప్, పోక్సో ఎన్‌డీపీఎస్ వంటి తీవ్రమైన కేసుల్లో ట్రయల్ వేగవంతం అయ్యేలా చూడాలని ఎస్పీ స్పష్టం చేశారు. బెయిల్, రిమాండ్ పిటిషన్ల సమయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని సూచించారు. "కోర్టు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవు. అదే సమయంలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి తగిన ప్రోత్సాహం ఉంటుంది" అని ఆయన హెచ్చరిం చారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్లుతమ పరిధిలోని కేసుల ట్రయల్ స్థితిగతులను నిరంతరం పర్యవేక్షించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పోలీస్ అధికారులు, కోర్టు మానిటరింగ్ విభాగానికి చెందిన సిబ్బంది పాల్గొన్నారు

## ఈనెల 23న ఏట్రవారి పాలెం బ్రహ్మంగారి తిరునాళ్ల

**కర్లపాలెం.మార్చి21,ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం లోని ఏట్రవారి పాలెం లో వేయించేసియున్న శ్రీమద్ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆరాధన (తిరునాళ్ల) మహోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. తిరుణాల రోజు భాగంగా స్వామివారి మొక్కుబడి జండాలకు నగరోత్సవం నిర్వహిస్తారు. ఆలయం వద్ద ఉన్న విద్యుత్ ప్రభల వద్ద కోలాటం భజనలు, కూచిపూడి నృత్యాలు, డాన్స్ బేబీ డాన్స్ లాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. స్వామివారి ఆలయం వద్ద బ్రహ్మంగారి జీవిత చరిత్ర నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారు. భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించాలని గ్రామ పెద్దలు కోరారు



## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**నిజాంపట్నం, మార్చి 21, ప్రభాతవార్త:** పవిత్ర రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లిం సోదరులు శనివారం భక్తి శ్రద్ధలతో చేసుకున్నారు. చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా పురవీధులలో ర్యాలీ



నిర్వహించుకుంటూ ముస్లింలు ఈద్గా వద్దకు చేరుకుని ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. పేదలకు దాన ధర్మాలు చేశారు. రంజాన్ మాసంలో కఠినమైన ఉపవాసదీక్షలు చేసి రంజాన్ పండుగ రోజు దీక్షలు విరమించారు. మండలంలోని నిజాంపట్నం, కూచినపూడి, బావాజీపాలెం, కొమరవోలు, దర్వేష్‌పాలెం, కోపూరివారిపాలెం అడవులదీవి తదితర గ్రామాలలోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రార్థనలు చేశారు. మత పెద్దలు సందేశాన్ని అందించారు. మండలంలోని అన్ని మసీదులను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.

## ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

**నిజాంపట్నం, మార్చి 21, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ దైవం పట్ల భక్తి భయం కలిగి ఉండాలని జడ్‌పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్యఅన్నారు. శనివారం మండలంలోని బెల్లం సత్యప్రసాద్, సోదరుడు అనగాని శివప్రసాద్‌కు రూ.2లక్షలు విరాళం అందించారన్నారు. నేడు రూ.50వేలు పంపించారని, తాను రూ.20వేలు ఆలయ అభివృద్ధికి అందజేస్తున్నానని



కొండవారిపాలెంలో నూతనంగా నిర్మించిన శ్రీహనుమత్ లక్ష్మణ సీతా సమేత కోదండరామస్వామి ఆలయంలో నూతన విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి మంత్రి అనగాని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి తెదెపా మండల పార్టీ అధ్యక్షుడు తాతా ఏడుకొండలు, అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, కేసన రామకృష్ణ, సుబ్బారావు, ఆలయ కమిటీ ప్రతినిధి ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

## దొంగ అరెస్టు

**-24 గంటల్లోనే కేసు ఛేదించిన చందోలు పోలీసులు**

**పిట్టలవానిపాలెం.మార్చి 21, ప్రభాతవార్త:** సినిమా ఫీల్డ్‌లో బౌన్సర్‌గా పనిచేసి, చెడు వ్యసనాలకు బానిసై పగటిపూట దొంగతనాలకు పాల్పడుతున్న ఓ కిలాడీ దొంగను చందోలు పోలీసులు అరెస్ట్ చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, ఫిర్యాదు అందిన కేవలం 24 గంటల్లోనే నిందితుడిని పట్టుకోవడంతో పాటు చోరీకి గురైన రూ. 2.45 లక్షల విలువైన బంగారు గొలుసును రికవరీ చేశారు. శనివారం చందోలు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో



బాపట్ల డీఎస్పీ జగదీష్ నాయక్ కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రెడ్డిపాలెం గ్రామంలో ఈనెల 7న పగటిపూట ఈ చోరీ జరిగిం దన్నారు. నిందితుడు బాధితురాలి ఇంటికి వెళ్లి.."మీ అబ్బాయి నాకు డబ్బులు ఇవ్వాల్సి అంటూ నమ్మబలికాడు. తన ఫోన్ నుంచి ఫోన్ చేసి "మీ అబ్బాయి మాట్లాడుతున్నాడు" అని బాధితురాలికి ఇచ్చాడు. అది తన కుమారుడే అని నమ్మిన ఆమె, నిందితుడికి రూ. 1400 నగదు ఇచ్చింది. అనంతరం ఆమెను మాటల్లో పెట్టి పాల ప్యాకెట్ల కోసం డైరీ ఫాం వద్దకు పంపాడు. ఆ సమయంలో ఇంట్లోకి చొరబడి బీరువాలోని 21 గ్రాముల బంగారు గొలుసును అపహరించి పరారయ్యాడు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన ప్రత్యేక బృందం, సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించింది. శనివారం ఉదయం ఎన్.హెచ్ 216 రెడ్డిపాలెం టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ఆటో దిగి పారిపోతున్న నిందితుడిని ఎస్సై శివకుమార్ తన సిబ్బందితో కలిసి వెంటాడి పట్టుకున్నారన్నారు. నిందితుడిపై గతంలో చెరుకుపల్లిలో కూడా చోరీ కేసు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 21 గ్రాముల బంగారు గొలుసు (విలువ సుమారు రూ. 2.45 లక్షలు). డీఎస్పీ జగదీష్ నాయక్, సీఐ హరికృష్ణ, ఎస్సై ఎం.వి. శివకుమార్, హెచ్‌సీ శ్రీనివాసరావు, సోమయ్యలను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. నేరం జరిగిన తక్కువ కాలంలోనే నిందితుడిని పట్టుకుని సొత్తు రికవరీ చేసిన పోలీస్ బృందాన్ని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ ప్రత్యేకంగా అభినందించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**రేపల్లె, మార్చి 21, ప్రభాతవార్త:** పట్టణంలో విద్యుత్ లైన్ల మరమ్మతులను దృష్టిలో ఉంచుకుని ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు రేపల్లె విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి.శ్యామ్ సుధాకర్ శనివారం తెలిపారు. 11 కె.వి 5వ ఫీడరు పరిధిలో మరమ్మతులు చేపడుతున్నందున పేటేరు రోడ్డు, ఓల్డుటౌన్ అంకమ్మ చెట్టు ప్రాంతం, పెదమసీదు, 30 పడకల ప్రభుత్వ వైద్యశాల ఎదురు రోడ్డు, ఆలీనగర్, ప్రభుత్వ కార్యాలయాల ప్రాంతం, రైల్వే స్టేషన్ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నందున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా : పీటా నాగమోహన్ కృష్ణ

నగరం, మార్చి 21, ప్రభాతవార్త: రేపల్లె నియోజకవర్గం ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉండాలని వైఎస్సార్ సీపీ పార్టీ సమన్వయకర్త పీటా నాగమోహన్ కృష్ణ అన్నారు. శనివారం నగరం పార్టీ కార్యాలయంకు విచ్చేసిన తొలుత నగరంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులతో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసే విజయం సాధించేదిగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ఇంకొల్లు రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి లుక్కా బాపనయ్య, నాయకులు నిజాంపట్నం కోటేశ్వరరావు, దొంతుబోయిన కొండలు రెడ్డి, పాగోలు వెంకటేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## యుద్ధం నియంత్రణకు భారత్ ప్రయత్నించాలి

**రేపల్లె, మార్చి 21, ప్రభాతవార్త:**

సామ్రాజ్యవాద శక్తులు తమ రక్తదాహాన్ని తీర్చుకోవడానికి యుద్ధోన్మాదానికి పాల్పడుతూ ప్రపంచంలోని ప్రజల జీవితాలతో చెలగాడమాడుతున్నందున తక్షణమే శాంతియుత వాతావరణం ఏర్పడేందుకు భారత ప్రభుత్వం



ప్రయత్నించాలని జనసాహితి అధ్యక్షుడు దివి కుమార్ కోరారు. శనివారం రేపల్లె క్రిడ్జి ఫ్రీ విద్యాసంస్థలో జరిగిన యుద్ధ వ్యతిరేక ప్రపంచ కవితా దినోత్సవ సమావేశానికి జనసాహితి కన్వీనర్ పి.డి.సోషలిజం అధ్యక్షత వహించారు. ప్రముఖ రచయిత కొత్తపల్లి రవిబాబు రచించిన "నా కులమే నా ఆయుధం" గ్రంధాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దివి కుమార్ మాట్లాడుతూ అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలని ప్రపంచ సార్వభౌమత్వాన్ని పరిరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, తేలప్రోలు శ్రీనివాసరావు, వై.నేతాంజనేయ ప్రసాద్, జొన్నలగడ్డ సుబ్బారావు, ఉపాధ్యాయులు, జనసాహితి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాలువలో ఈతకు దిగి వ్యక్తి దుర్మరణం

**తెనాలి మున్సి పాలిటీ, మార్చి21,(ప్రభాతవార్త):** పట్టణంలో రంజాన్ పండుగ నాడు తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పట్టణంలోని సుల్తానాబాద్ కు చెందిన సయ్యద్ మస్తాన్ వలి అనే వ్యక్తి తన స్నేహితుడైన వలితో కలిసి సమీప అంగలకుదురు కాలువలో స్నానానికి దిగి, మునిగిపోయి ఊపిరాడక మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు ఇద్దరు స్నేహితులు ఉదయం నుండి అతిగా మద్యం సేవించి సాయంత్రం కాలువలో దిగారని దీంతో ఊపిరాడక మస్తాన్ వలి కాలువలో మునిగిపోగా, స్థానికులు గమనించి ఒడ్డుకు చేర్చే సమయానికే అతను మృతి చెందాడని తెలిపారు. ఈ ఘటనపై 3 టౌన్ పోలీసులు కేసు నమోదు చేసినట్టు సమాచారం.



# అట్టహాసంగా తెనాలి మార్కెట్‌యార్డు పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**తెనాలి టౌన్ మార్చి21(ప్రభాతవార్త):** తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డ్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం సాయంత్రం స్థానిక మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్గా జనసేన పార్టీకి చెందిన తోట దుర్గాప్రసాద్ తన అనుచరులతో మేళతాళాలతో పట్టణంలోని శివాజీ చౌక్ ప్రాంతం నుండి పురవీధుల గుండా వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణానికి భారీ ర్యాలీగా చేరుకున్నారు.



అదేవిధంగా మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా నియమితులైన తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ తెలుగుయువత నాయకులు పాలడుగు సురేంద్ర తన అనుచరులతో, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వెంట రాగా, పెదరావూరు గ్రామం నుండి పట్టణంలోని ప్రధాన వీధుల గుండా మార్కెట్ యార్డ్ ప్రాంగణానికి భారీ ర్యాలీతో చేరుకున్నారు. ఈ ర్యాలీలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలతో పట్టణంలోని ప్రధాన వీధులన్నీ కిక్కిరిసిపోయాయి భారీ ఎత్తున డీజే సౌండ్ లతో ద్విచక్ర వాహనాలు కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణానికి పట్టణం నుండే కాకుండా పరిసర గ్రామాల నుండి కూటమి పార్టీల కార్యకర్తలు, నేతలు వేలాదిగా తరలివచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, వేమూరు శాసనసభ్యులు నక్క ఆనంద్ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభకు మార్కెట్ యార్డ్ కార్యదర్శి సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానంగా వ్యవసాయ ఆధారిత రైతులు కలిగిన ప్రాంతమని రైతులను వ్యవసాయాన్ని బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం వారికి అండదండలుగా నిలబడుతుందని గత ప్రభుత్వ హయాంలో నిరాదరణకు గురైన వ్యవసాయ రంగాన్ని రైతులను నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందించటం అలాగే రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి, కూటమి ప్రభుత్వం రైతులపై ఉన్న అభిమానాన్ని తెలియపరుస్తుందన్నారు. స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ యార్డు పాలకవర్గంగా ఎంపికైన మీరందరూ మీ పార్టీలకు పేరు వచ్చేలాగా పనిచేయాలని రైతుల సేవలో ముందుండాలని కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా రైతులకు అండగా నిలవాలన్నారు. శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ మొదటినుండి రైతులకు రైతు కూలీలకు అండగా నిలబడే పార్టీ అని ప్రజలకు అన్నం పెట్టే రైతును రాజుగా చేయటమే కోటమీ ప్రభుత్వ లక్ష్యమని ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతులకు అందాల్సిన సదుపాయాలు పంటలకి అందవలసిన గిట్టుబాటు ధరలను సకాలంలో అందిస్తూ ప్రతి రైతును ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు అలాగే వ్యవసాయ ఆధారిత రైతులకు కాకుండా ఉద్యానవన రైతులకు ప్రోత్సహిస్తూ వారికి అండగా నిలబడేటం కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్ చైర్మన్గా నియమితులైన తోట దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, యార్డు చైర్మన్గా నన్ను ఎంపిక చేసిన స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని క్రమశిక్షణ గలిగిన జనసేన పార్టీ కార్యకర్తగా రైతులకు అండగా ఉంటూ పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తానని ఆశ భావం వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్ గా నియమితులైన పాలడుగు సురేంద్ర మాట్లాడుతూ, రైతు కుటుంబం నుండి వచ్చిన నాకు రైతుల పడే కష్టాలు గురించి అవగాహన ఉందని ఒక రైతు బిడ్డగా ప్రభుత్వానికి రైతులకు మధ్య అనుసంధానకర్తగా పనిచేస్తానన్నారు. వేమూరు శాసనసభ్యులు నక్క ఆనంద్ బాబు మాట్లాడుతూ మార్కెట్ యార్డు చైర్మన్గా మరియు సభ్యులుగా నియమితులైన మీరందరూ బాధ్యతగా పనిచేసే ప్రభుత్వానికి రైతులకు మధ్య వారధి లాగా పని చేయాలని రైతులకు రైతు కూలీలకు అండదండలుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులు వడ్రానం హరిబాబు పలువురు స్థానిక కోటమి నేతలు పెద్ద ఎత్తున సమీప గ్రామాలను రైతులు రైతు కూలీలు కూటమి పార్టీల కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం వంట గ్యాస్ సరఫరా చేయాలి : తహాశీల్దార్ కళ్యెం శ్రీనివాసశర్మ

**చేబ్రోలు(పొన్నూరు), మార్చి 21,ప్రభాతవార్త:** ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు డెలివరీ బాయ్ ద్వారా గ్యాస్‌ను వినియోగదారుని ఇంటి వద్దకే సరఫరా చేయాలని తహాశీల్దార్ కళ్యెం శ్రీనివాసశర్మ ఆదేశించారు. మండల కేంద్రమైన చేబ్రోలులోని శ్రీ వెంకట సాయి గ్యాస్ ఏజెన్సీని శనివారం తహాశీల్దార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాల్లోని వినియోగదారులకు వారు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న తేదీ నుంచి నిర్ణీత సమయానికి డెలివరీ చేయాలని ఆదేశించారు. ఏ వినియోగదారుడు గ్యాస్ ఏజెన్సీకి వచ్చి క్యూలో నిలబడడం అనేది లేకుండా చూడాలని ఏజెన్సీ నిర్వాహకుడికి సూచించారు. పాతరెడ్డిపాలెంలోని వినియోగదారునితో తహాశీల్దార్ శ్రీనివాసశర్మ ఫోన్‌లో మాట్లాడి డెలివరీ తదితర వివరాలను అడిగి తెలుసుకొన్నారు. డెలివరీ బాయ్ అదనంగా ఏమైనా వసూలు చేస్తున్నాడా...?అనే విషయాలను కూడా అడిగి తెలుసుకున్నారు. మండలంలోని గ్యాస్ వినియోగదారులు అదనంగా నగదు చెల్లించవద్దని సూచించారు. ఆన్‌లైన్‌లో గతంలో ఏవిధంగా బుక్



చేసుకున్నారో..? అదేవిధంగా బుక్ చేసుకోండి మీ ఇంటికి అనుకున్న సమయానికి గ్యాస్ ఇంటికి చేరుతుందన్నారు. ఏజెన్సీ నిర్వాహకులు కూడా గ్యాస్ పంపిణీలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొంటామన్నారు. అవసరమైన ఎజెన్సీని కూడా రద్దు చేస్తామని తహాశీల్దార్ శ్రీనివాసశర్మ హెచ్చరించారు.

# పొన్నూరు అభివృద్ధిపై చిట్టినేని శాశ్విత సంతకం

## -కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్

**పొన్నూరు, మార్చి 21,ప్రభాతవార్త:** పొన్నూరు పురోభివృద్ధిలో మాజీ ఎమ్మెల్యే చిట్టినేని వెంకట్రావు పేరు శాశ్విత సంతకమై నిలిచి ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్ అన్నారు. చిట్టినేని వెంకట్రావు 25వ వర్ధంతి సందర్భంగా శనివారం పిబిఎన్ కళాశాల రోడ్డులోని ఆయన సమాధి వద్ద పార్టీ నాయకులు, బంధువులు, స్నేహితులు, అభిమానులు పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దిలీప్ మాట్లాడుతూ చిట్టినేని ఎమ్మెల్యేగా పనిచేసిన ఐదేళ్ళలోనే పట్టణం, ఆనాడు నియోజకవర్గ పరిధిలో ఉన్న పొన్నూరురూరల్, పెదనందిపాడు, కాకుమాను మండలాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టించారన్నారు. పట్టణంలోని ప్రజల దాహార్తిని తీర్చేందుకు వందెకరాల చెరువు ద్వారా నేడు పురపరిధిలోని ప్రతి గడపకు శుద్ధమైన త్రాగునీరు అందుతుందన్నారు.చిట్టినేని ముందుచూపుకు ఇది నిదర్శనమన్నారు.పురపాలక సంఘం ఆర్థింగా పటిష్ట పరిచిన చిట్టినేని ఆనాడు మూడు మండలాల రైతాంగం పడుతున్న కష్టాలను ఎత్తిపోతల పథకాల ద్వారా తీర్చారని చెప్పారు. వారి అనుచరులకు ఆత్మీయతను, క్రమశిక్షణను పంచి ఆదర్శ నాయకుడుగా నిలిచారన్నారు. అనంతరం



గోతాలస్వామి ఆశ్రమంలో, నిడుబ్రోలు ప్రభుత్వాసుపత్రిలో, అమ్మ సేవా నిలయంలో వృద్ధులకు, రోగులకు, వికలాంగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆలపాటి దేవేంద్రనాథ్, ఆకుల వెంకటేశ్వరరావు, యామని శ్రీహరి, పెద్ది మురళీ,నూతలపాటి శ్రీను, అల్లం సాంబయ్య, ఊక శ్రీను, బుడ్డియ్య, సారెద్దు రాంబాబు, బొలగాని నాగరాజు, పాతూరి నాగరాజు, చొక్కా రవిబాబు, ప్రసన్న, ఫణి, శ్రీను, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**వట్టిచెరుకూరు, మార్చి 21, ప్రభాతవార్త:** మండలంలోని ముట్లూరు, పుల్లడిగుంట, కొర్నెపాడు, వట్టిచెరుకూరు, కుర్నూతల, తదితర గ్రామాల్లో ముస్లిం సోదరులు రంజాన్ పర్వదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు



ఉదయం మసీదులకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ర్యాలీగా గ్రామాల్లో ఉన్న ఈద్గా మైదానాలకు చేరుకున్నారు. అక్కడ సాంప్రదాయ పద్ధతులతో ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రజల మధ్య శాంతి, సామరస్యాన్ని, సోదర భావాన్ని పెంపొందించే ఈ వేడుకను భక్తిపరవశంతో జరుపుకున్నారు. మండలంలోని పుల్లడిగుంట గ్రామం ప్రధాన రహదారి పక్కనున్న ఈద్గా వద్ద హాఫీజ్ మహమ్మద్ ఇనాం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు సామూహిక ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ధార్మికో పన్యాసం చేశారు. ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా ఒకరికొకరు ఆలింగణం చేసుకున్నారు. ప్రతి ముస్లిం సోదరులు చేసే ప్రార్థనకు అల్లాహ్ ఆశీస్సులు లభించి కోరికలన్నీ నెరవేర్చాలని మనస్ఫూర్తిగా కోరుతున్నారు . ఈ రంజాన్ అందరి జీవితాల్లో ఆనందం, శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని మనస్ఫూర్తిగా ప్రార్థనలు చేశారు. ఎంతో నియమనిష్టలతో నెల రోజులపాటు ఉపవాస దీక్షతో పొందిన ఉపదేశం శాంతి కరుణ దానం ప్రతి మది నుండి సమాజానికి చేరిందనే ఆశాభావం వ్యక్తం చేశారు శాంతి సుహృద్భావ ప్రతిఒక్కరిలో వెల్లి వెరిసింది. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# శ్రీవిఖానస శ్రీనివాస ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర స్వామి గానామృతం

**తెనాలి టౌన్ మార్చి21(ప్రభాతవార్త):** కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామికి శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో తెనాలి బాలాజీ రావు పేటలో రూపొందించనున్న నారాయణ అష్టాక్షరి దివ్య క్షేత్రం కు సేకరిస్తున్న భూదాన విరాళంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ట్రస్టు నిర్వాహకులు పిలుపునిచ్చారు. స్థానిక బాలాజీ రావు పేట లోని కోట బద్రీనాథ్ గుప్త స్థల ప్రాంగణంలో ట్రస్టు ఆధ్వర్యంలో 39వ శనివారం శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృత కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. తొలుత శ్రీ వెంకటేశ్వర స్వామికి , శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. శ్రీ పంచముఖ ఆంజనేయ



స్వామి సంకీర్తనా బృందం ఆధ్వర్యంలో మహిళలు, భక్తులు విశేషంగా పాల్గొని గానామృతాన్ని భక్తిశ్రద్ధలతో ఆలపించారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజ్నా మున్సిపల్ కమిషనర్ ఆకురాతి రామచంద్రరావు దంపతులు, రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పుష్కర గ్రహీత, ట్రస్ట్ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు లక్కరాజు సాయి కి ట్రస్టు నిర్వాహకులు స్వామి వారి జ్ఞాపికను , అందజేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు ఆర్ . వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న వెంకటేశ్వర స్వామి గానామృతం కార్యక్రమానికి భక్తుల నుండి విశేష స్పందన లభించడం సంతోషకరమన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన నారాయణ అష్టాక్షరి దివ్య క్షేత్రం భూదాన విరాళంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. 49 వారాలపాటు జరిగే గానామృతం కార్యక్రమంలో ఏడు వారాలకు ఒకసారి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శనివారం నిర్వహించిన గానామృతం కార్యక్రమంలో రాజ్నా మున్సిపల్ కమిషనర్ ఆకురాతి రామచంద్రరావు దంపతులు పాల్గొనడం ఆనందాయక మన్నారు. అలాగే ట్రస్టు సాంస్కృతిక విభాగ అధ్యక్షులు, స్వరలయ వేదిక వ్యవస్థాపకులు లక్కరాజు సాయి రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారం అందుకోవటం హర్షనీయ మన్నారు. కార్యక్రమంలో రాజా మున్సిపల్ కమిషనర్ ఆకురాతి రామచంద్ర రావు, ఉగాది పుష్కర గ్రహీత లక్కరాజు సాయి లు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో పది అడుగుల భూదాన విరాళం అందజేసిన దాతలకు ట్రస్టు సభ్యులు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ట్రస్టు కోఆర్డినేషన్ కన్వీనర్ గా పట్టణానికి చెందిన ఎం. గోపీచంద్ ను నియమించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మూర్తి వెంకటేశ్వరరావు, గుడివాడ బాలకృష్ణ, సంకీర్తన అధ్యక్షురాలు మూర్తి అనురాధ, ట్రస్టు సభ్యులు రొంపిచర్ల సురేష్, మాజేటీ వెంకటేష్ ,కోట రవిశంకర్, కాలేపల్లి రాజశేఖర్, గోలి సోమశేఖర్, వెచ్చా కిషోర్, సంకీర్తన సభ్యులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# విద్యార్థుల మృతికి ఎస్ఆర్ఎం యాజమాన్యం సంతాపం

మంగళగిరి, మార్చి 21 , ప్రభాతవార్త కుకునూరు సమీపంలోని గోదావరి నదిలో శుక్రవారం దిగి ప్రమాదవశాత్తు యూనివర్సిటీకి చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోవడం విచారకరమనీ, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నామని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ శనివారం ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేసింది. ఈ దురదృష్టకర సంఘటన పై యూనివర్సిటీ తీవ్రమైన విషాదాన్ని మరియు దుఃఖాన్ని వ్యక్తం చేస్తున్నట్లు వైస్ ఛాన్స్ లర్ కార్యాలయం పేర్కొంది. సెలవుల కారణంగా అనుమతి పొందిన అవుట్ పాస్ లపై భద్రాచలం వెళ్ళిన ముగ్గురు విద్యార్థులు గోదావరి నదిలో లోతైన ప్రవాహంలో చిక్కుకుని మునిగిపోయారనీ, ఈ విషాదకర సంఘటనలో యూనివర్సిటీకి చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని నిర్ధారించడానికి చింతిస్తున్నట్లు వీ సీ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలనీ, వారి తల్లిదండ్రులకు జరిగిన నష్టాన్ని భరించే శక్తి, ఆత్మస్థైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు యూనివర్సిటీ తన ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేసింది.

# దాతృత్వానికి ప్రతీక రంజాన్

## -భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

## -ఈద్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన ముస్లీం సోదరులు

**పొన్నూరు, మార్చి 21,ప్రభాతవార్త:** దాతృత్వానికి ప్రతీక రంజాన్ అని,ముస్లీంల అత్యంత పెద్ద పండుగలలో రంజాన్ ఒకటని పలువురు మత పెద్దలు చెప్పారు. స్థానిక ఇటికంపాడు రోడ్డులోని ఈద్గా వద్ద శనివారం



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద పెద్ద పెద్ద గుడారాలను ఏర్పాటు చేసి నమాజ్ చేసుకునేందుకు వీలుగా సౌకర్యాలను కల్పించారు. మత పెద్దలు రంజాన్ పర్వదిన ప్రాధాన్యతను, ప్రాముఖ్యతను వివరించారు. నెల రోజులపాటు ఉపవాస దీక్షలు చేసి అల్లాహ్ కృపకు పాత్రులు అయ్యారని పలువురు పెద్దలు చెప్పారు. ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొనేందుకు వచ్చే వారికి మంచినీరు, మజ్జిక తదితరాలను కొంత మంది దాతలు స్టాల్స్‌ను ఏర్పాటు చేసి పంపిణీ చేశారు. పలువురు ముస్లీం నాయకులు, అల్లాహ్ భక్తులు పేదలకు వస్త్రాలను, బియ్యాన్ని, నగదును దానం చేశారు. ముస్లీంలు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఒకరికొకరు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మొత్తం మీద రంజాన్ పర్వదినాన్ని ప్రశాంతంగా, ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

# పెదకూరపాడులో రంజాన్ ర్యాలీ.. ఆధ్యాత్మిక హోరు

**పెదకూరపాడు, మార్చి21,ప్రభాతవార్త :** రంజాన్ వేడుకలు అంబరాన్నంటాయి. మండల కేంద్రంలోని 7 మసీదులకు చెందిన ముస్లిం సోదరులు ర్యాలీగా ఈద్గాకు చేరుకున్నారు. ఖిల్లాహు అక్బర్‌ఖి అంటూ ఆ దేవదేవుని స్మరిస్తూ సాగిన ఈ యాత్ర ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. మోజాన్ ముస్తఫా మాట్లాడుతూ.. ప్రతి ముస్లిం ప్రేమ, జాలి, కరుణ కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని, పేదలకు దానధర్మాలు చేసి తమ ఉదారతను చాటుకున్నారు.

# ఏకగ్రీవంగా నూతన జేపీసీ కమిటీ ఎన్నిక

వట్టిచెరుకూరు, మార్చి 21, ప్రభాతవార్త : మండలంలోని పుల్లడిగుంట పంచాయతీ కార్యాలయంలో శనివారం ప్రత్తిపాడు తాలూకా ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఎన్నిక కార్యదర్శిగా ఆర్.రాధాస్వామిరెడ్డి, టీచర్స్ అసోసియేషన "(ఎస్టియు) సంయుక్త కార్యదర్శులుగా డి. అంజయ్య, గ్రామ వార్డు సచివాలయం కె.రఘునాథరెడ్డి, టీచర్స్ అసోసియేషన్(ఎస్టియు)బి.సంధ్యా



ఏకగ్రీవంగా జరిగినట్లు వైద్య ఆరోగ్యశాఖ ప్రత్తిపాడు తాలూకా యూనిట్ అధ్యక్షులు కె.శేషగిరిరాజు తెలిపారు. ఈ సందర్భంగా శేషగిరి రాజు మాట్లాడుతూ..ఈ ఎన్నిక వట్టిచెరుకూరు, ప్రత్తిపాడు మండల పరిధిలోని ప్రభుత్వ శాఖల ఉద్యోగులను జేపీసీ ప్రతినిధులుగా ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ ఎన్నికకు జేపీసీ జిల్లా జాయింట్ సెక్రటరీ టి.మహేష్ పరిశీలకులుగా వ్యవహరించారని వివరించారు.జేపీసీ నూతన కార్యవర్గ చైర్మన్‌గా ప్రత్తిపాడు తాలూకా యూనిట్ అధ్యక్షులు కె.శేషగిరిరాజు, వైస్ చైర్మన్ గా టీచర్స్ అసోసియేషన్ (యనమదల) ఏ.యోగానందరావు, ప్రత్తిపాడుపిఆర్ ఏఈ ఏ.రాంబాబు, ప్రత్తిపాడు పెన్షనర్ అసోసియేషన్ రాణి, పశుసంవర్ధక శాఖ కోశాధికారి పి.సతీష్, ఎన్జీ జీవోస్ అసోసియేషన్, గ్రామ వార్డు సచివాలయం, కొర్నెపాడు జి. నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఎస్.భాగ్యలక్ష్మి, టీచర్స్ అసోసియేషన్ (ఎస్టియు), డి.భాస్క రావు, (క్లాస్ ఫోర్ ఎంప్లాయిస్ అసోసియేషన్), జి.ప్రేమ్ కుమార్, టీచర్స్ అసోసియేషన్ (యుటిఎఫ్) వి.గోపి, (అగ్రికల్చర్ అసోసియేషన్) ఏక గ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. జేపీసీ నూతన చైర్మన్ శేషగిరి రాజు మాట్లాడుతూ..ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సమస్యలపై రాష్ట్ర, మరియు జిల్లా కమిటీల పిలుపు మేరకు స్పందించి ఉద్యోగులకు రావలసిన డిఏ, పిఆర్సి కమిటీ ఏర్పాటు, ఐఆర్ గురించి పోరాటం చేస్తామన్నారు.

# ధ్యానంతో మానసిక ప్రశాంతత సాధ్యం

**కొల్లిపర, మార్చి 21, ప్రభాతవార్త:** మానసిక ప్రశాంతత పొందాలంటే ధ్యానంతోనే సాధ్యపడుతుందని కాంతి జగత్ ధ్యాన వ్యవస్థాపకుడు ఆస్ట్రల్ శ్రీకాంత్ అన్నారు.శనివారం కొల్లిపరలోని ఆరిమండవారి కళ్యాణ మండపంలో ఆరిమండ లక్ష్మీచంద్ర ఆధ్వర్యంలో ధ్యాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆస్ట్రల్ శ్రీకాంత్ మాట్లాడుతూ దైనందిన జీవితంలో ప్రతి వ్యక్తి ధ్యానం చేయడాన్ని అలవర్చుకోవాలని చెప్పారు.సహజమైన ప్రక్రియగా ధ్యానం ద్వారా మానసిక వత్తిడిని తగ్గించుకుని అంతర్గత శక్తిని పొందవచ్చునని ఆయన తెలిపారు.ప్రస్తుత జీవిత కాలంలో ధ్యానం




అవసరమెంతైనా ఉందన్నారు.భావోద్వేగాలను అదుపులో ఉంచుకునేందుకు ధ్యానం ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరూ గ్రహించాలని ఆయన కోరారు.ధ్యానం అలవాటయితే చోటుచేసుకునే మార్పులను ప్రత్యక్షంగా గమనించవచ్చునని శ్రీకాంత్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పి.శ్రీధర్, డిఎన్ఎ స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధిలో చిట్టినేనిది ప్రత్యేక శైలి

## -కాంగ్రెస్‌పార్టీ నాయకుడు సజ్జా కృష్ణబాబు

**పొన్నూరు, మార్చి 21,ప్రభాతవార్త:** పొన్నూరు నియోజకవర్గ అభివృద్ధిలో స్వర్గీయ ఎమ్మెల్యే చిట్టినేని వెంకట్రావుది ప్రత్యేక శైలి అని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకుడు సజ్జా కృష్ణబాబు అన్నారు. నిడుబ్రోలులోని మాజీ ఎమ్మెల్యే చిట్టినేని వెంకట్రావు సమాధివద్ద పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మాట్లాడుతూ తన రాజకీయ గురువు చిట్టినేని అని చెప్పారు. తనకే కాదు ఎంతో మందిని రాజకీయ నాయకులుగా తయారు చేసిన ఘనత చిట్టినేనిదన్నారు. చిట్టినేని ఒక్క పర్యాయం



ఎమ్మెల్యేగా పనిచేస్తేనే చిరస్థాయిగా గుర్తుండిపోయేలా అభివృద్ధి చేశారన్నారు. అటువంటి ఆదర్శభావాలు ఉన్నటువంటి వ్యక్తిని కోల్పోవడం ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటన్నారు. చిట్టినేని ఆత్మకు శాంతి చేకూరాలని కృష్ణబాబు చెప్పారు. కృష్ణబాబుతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నివాళులర్పించినవారిలో ఉన్నారు.

# సంఘటితంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం

## -సిఐటియు రమేష్ బాబు

**పెదనందిపాడు మార్చి 21(ప్రభాతవార్త) :** సంఘటితంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారమవుతాయని సి.ఐ.టి.యు.మండల నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు అన్నారు.శనివారం పెదనందిపాడు మండలం పాలపర్రు లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు అన్నలదాసు ఆశీర్వాదం అధ్యక్షత వహించుగా రమేష్ బాబు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు పని దొరకటం లేదని,ఏ రోజుకు ఆరోజు కూలి చేసుకుంటేనే కాని ఇళ్ళు గడవని బ్రతుకులని,ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.వ్యవసాయ కార్మిక సంఘం మండల



నాయకులు అన్నలదాసు ఆశీర్వాదం మాట్లాడుతూ,శనగ,మొక్కజొన్న పంటలు అధికంగా వేయడం వలన వ్యవసాయ కార్మికుల కు పనులు కరువయ్యాయని అన్నారు.ఉపాధి పని కల్పించక పోవడం వలన పూట గడవడం కష్టంగా ఉందని అన్నారు. ఉపాధి హామీ కార్మికులకు పనులు చూపించి కుటుంబానికి మూడు వందల రోజులు పని కల్పించాలని,రోజుకు 600 రూ.లు కూలి ఇవ్వాలని కోరారు. పని ప్రదేశం లో కనీస వసతులు కల్పించాలని కోరారు.పని కావాలని కోరిన ప్రతి కార్మికునికి పని ఇవ్వాలని కోరారు.పేరు మార్చి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని,మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని, ఎమ్.ఎన్.ఆర్.జి.ఎ. పథకం రద్దు చేయాలని కోరారు.రాష్ట్రాల మీద భారాలు వేయకుండా, కేంద్ర ప్రభుత్వం గతంలో మీదిరిగానే 90 నిధులు ఇవ్వాలని కోరారు. అనంతరం గ్రామ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది....నూతన గ్రామ కమిటీ అధ్యక్షునిగా భూషణం.. కమిటీ అధ్యక్షులుగాగొర్రె భూషణం , కార్యదర్శిగా కొప్పుల కన్నయ్య.సభ్యులుగా అన్నలదాసు ఆశీర్వాదం, మెరిగల దానియేలు, రాజుపాలెం ఆశీర్వాదం, చుక్కా సురేష్, అన్నలదాసు ప్రకాశరావు,గొర్రె లూథర్ పాల్,అన్నలదాసు మోషే,ఇనగంటి కృపారావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# వైభవంగా రంజాన్ వేడుకలు

**కొల్లిపర, మార్చి 21, ప్రభాతవార్త:** నెల రోజుల ఉపవాసం అనంతరం ముస్లిం సోదరులు నిర్వహించుకున్న రంజాన్ పర్వదినం వేడుకలు శనివారం వైభవంగా జరిగాయి. కొల్లిపర మండలంలోని తూములూరు, దావులూరు,పిడపర్రు,కొల్లిపర,వల్లభాపురం,మున్నంగి తదితర గ్రామాలలో



ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రార్ధనలు చేసుకున్నారు.అల్లాహ్ అక్బర్ అంటూ ఈదుల్ పితర్ ప్రత్యేక ప్రార్ధనలలో ముస్లిం సోదరులుభక్తిభావాన్ని చాటుకున్నారు.రంజాన్ పర్వదిన విశిష్టతను,ఖురాన్ చూపిన బాటలో జీవితాన్ని కొనసాగించాల్సిన ఆవశ్యకత గురించి మౌలానా అజీన్‌తుల్లా ప్రసంగించారు.నమాజ్ అనంతరం సర్వ మానవాళి సంక్షేమం కోసం అల్లాహ్‌ను ముస్లిం సోదరులు సామూహికంగా ప్రార్థించారు.

పరస్పరం ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.నూతన వస్త్రాలు ధరించి ర్యాలీగా అధిక సంఖ్యలో ఈద్గాల వద్దకు చేరుకుని ప్రార్ధనలు జరుపుకోవడం విశేషం.పేద వర్గాలకు దానధర్మాలు చేశారు.రంజాన్ సందర్భంగా హిందువులు, క్రైస్తవులు,ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు శంకరమఠంలో శ్రీ వామన చరిత్ర ప్రవచనము

**పొన్నూరు, మార్చి 21,ప్రభాతవార్త:** ప్రతి మాసం వాణీ దరహాసం సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీ సాయంత్రం 6.30గంటలకు బ్రాహ్మణ బజారులోని గాయత్రీ మందిరం, శంకరమఠంలో శ్రీ వామన చరిత్రము అనే అంశంపై ప్రవచన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బ్రాహ్మణ మహాసభ కార్యదర్శి, కోశాధికారులు ఎఆర్‌కెవిస్టీ సాయి, దేశిరాజు బాలగంగాధరతిలక్ చెప్పారు. సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ప్రతి నెలా ఏదో ఒక సాహిత్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇది నిరంతరం ప్రతి నెలా కొనసాగుతుందన్నారు. ప్రవచన కర్త పావులూరి బలరామకృష్ణ ప్రవచనం చేస్తారని చెప్పారు. సాహితీ ప్రియులు, భాషాభిమానులు, సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించి కార్యక్రమం సజావుగా జరిగేవిధంగా చూడాలని నిర్వాహకులు కోరారు.

# పెదనందిపాడులో ఘనంగా రంజాన్ వేడుకలు

**పెదనందిపాడు మార్చి 21 (ప్రభాతవార్త)** పెదనందిపాడు జుమ్మా మసీదులో శనివారం రంజాన్ పండుగ సందర్భంగా మత పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా రంజన్ ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ముస్లిం సోదరులు.



చిన్నారులు మత పెద్దల దీవెనలు తీసుకున్నారు. రంజాన్ ప్రార్ధన అనంతరం గత నెల రోజుల నుండి ముస్లిం సోదరులు తీసుకున్న ఉపవాస దీక్షలు విరమించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకొని మిఠాయిలు పంచుకున్నారు. పేదలకు సహాయం చేశారు.

# 23న అవగాహనలో సర్దార్ భగత్‌సింగ్ వర్ధంతి

**గుంటూరు కల్చరల్,మార్చి 21,ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ఆధ్వర్యంలో విప్లవ వీర కిశోరం భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమం స్థానిక కొత్తపేటలోని భగత్‌సింగ్ విగ్రహం వద్ద మార్చి 23వ తేదీ సోమవారం ఉదయం 9.30గంటలకు నిర్వహించబడుతుందని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ,జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కె.ఎస్.లక్ష్మణరావు,జన చైతన్య వేదిక అధ్యక్షుడు లక్ష్మణరెడ్డి,మాజీ శాసనసభ్యులు లింగంశెట్టి ఈశ్వరరావు,సీనియర్ న్యాయవాది నడింపల్లి గురుదత్ లు ప్రసంగిస్తారన్నారు.బ్రిటిష్ సామ్రాజ్యవాదం నశించాలి,విప్లవం వర్థిల్లాలి అనే నినాదాలతో మార్చి 23న ఉరకంబం ఎక్కి అమరులైన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లకు నివాళులర్పిద్దాం రండి అంటూ అవగాహన సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# సత్తెనపల్లి బార్ అసోసియేషన్ ఎన్నికల్లో తొలిసారిగా ముక్కోణపు పోటీ

## -అధ్యక్షుని రేసులో చిన్నం మణిబాబు, గంగూరి అజయ్ కుమార్, పూదోట రాజు

**సత్తెనపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా సత్తెనపల్లి బార్ అసోసియేషన్ 20627 ఎన్నికల్లో అధ్యక్ష పదవికి మొదటి సారిగా ముక్కోణపు పోటి నెలకొంది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఉపసంహరణ శుక్రవారంతో ముగియటంతో అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేసిన చిన్నం మణిబాబు, గంగూరి అజయ్ కుమార్, పూదోట రాజు లలో ఏ ఒక్కరూ తమ నామినేషన్ ఉపసంహరించుకోలేదు.. దీంతో బరిలో ముగ్గురూ పోటీ పడటండటంతో ముక్కోణపు పోటీలో ఎవ్వరికీ వారు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. బార్ అసోసియేషన్ ఎన్నికలు నోటిఫికేషన్ విడుదల చేయంటంతో అధికార పార్టీకి చెందిన లీగల్ సెల్ న్యాయవాదులు పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి



ఎవ్వరెవ్వరు పోటీలో ఉండాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా పూదోట రాజును అధ్యక్షులుగా పోటీ చేయాలని తీర్మానించారు. అయితే అన్యూహంగా రాజుతో పాటు అదేపార్టీ లీగల్ సెల్ కు చెందిన న్యాయవాది గంగూరి అజయ్ కుమార్ కూడా నామినేషన్ దాఖలు చేయటం చర్చనీయాంశమైంది. దింతో నామినేషన్ ఉపసంహరణ సమయం దగ్గర పడుతుండటంతో వీరిలో ఒకరిని బుజ్జగించి నామీనేషన్ ఉపసంహరంచు కునేలా సమావేశం ఏర్పాటు చేశారు. పూదోట రాజు, గంగూరి అజయ్ కుమార్ లను పిలిచి చర్చించారు. ఒకదశలో పూదోట రాజు నామినేషన్ ఉపసంహరించు కుంటాను పోటీల్లో ఉండనని రాత్రి చెప్పి ఇంటకెళ్లిన తరువాత తూచ్ నేను ఆలా చెప్పలేదు ఆలోచించుకొని చెబుతాను అన్నారు ...ఇంతలోనే ఉపసంహరించుకుంటున్నారని ఎలా చెబుతారని అంటున్నారని పలువురు న్యాయవాదులు బహిరంగానే చర్చించుకుంటున్నారు.

**ఎవరికి వారు తగ్గేదే లేదంటూ ధీమా:**

అధ్యక్ష పోటీలో నెలకొన్న అభ్యర్థులు చిన్నం మణిబాబు, గంగూరి అజయ్ కుమార్, పూదోట రాజు లు నేనే గెలుస్తాను అంటూ తగ్గేదే లేదు అంటూ ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మొత్తం న్యాయవాదుల ఓట్లు 168 ఉన్నాయి. పోటీ చేస్తున్న వారిలో గంగూరి అజయ్ కుమార్ 2019 లో బార్ అధ్యక్షులుగా ఏకగ్రీవం కాగా కోవిడ్ సమయం కావటంతో 2021 వరకు కొనసాగారు. అనంతరం 202526 జరిగిన ఎన్నికల్లో కూడా గెలుపొందిన అజయ్ ముచ్చటగా మూడో సారి బరిలో నిలిచి తన అదృష్టాన్ని పరిక్షించుకుంటున్నారు. అయితే మిగిలిన ఇద్దరు చిన్నం మణిబాబు, పూదోట రాజు లు మాత్రం తొలిసారి అధ్యక్ష రెసులో నిలిచారు.

**జూనియర్ న్యాయవాదులే కీలకం**

మొత్తం ఓట్లులో సుమారు యాభైయ్ వరకు జూనియర్ న్యాయవాదులు ఓట్లు ఉండగా షెడ్యూల్ క్యాస్ట్ వర్గానికి చెందిన వారివి 46 కలిపి సుమారు వంద ఓట్లు ఉన్నాయి. వీరికి తోడు మైనారిటీ, బీసీ సామాజిక వర్గాల వారు తోడైతే వారు ఎటు వైపు మొగ్గుచూపితే వారు జయకేతనం ఎగరెస్తారు. దీంతో పోటీ చేస్తున్న వారు ఎవరికి వారు అయా వర్గాల వారిని ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమైయ్యారు. అయితే ఇది ఇలా ఉండగా జనరల్ సెక్రెటరీ స్థానానికి పోటీ చేసిన షేక్ జానీ ఖాజావలీలు తన నామినేషన్ ను ఉపసహరించుకోవడంతో గంటా వెంకటశివ ఎక్రగీవమయ్యారు. ఉపాధ్యక్షులుగా సందెపోగు బాబురావు, గుజ్జర్లపూడి సురేష్ బాబు పోటీ పడుతున్నారు. సహాయ కార్యదర్శులుగా తిరుమల పూర్ణచంద్రరావు, కాశీమాల మార్కు పోటీలో ఉన్నారు. మరో పదవికి తాళ్లూరి రాజా విజయ్ భారత్, ఎన్ రామాంజనేయులు పోటీలో ఉన్నారు. జూనియర్ ఎగ్జిక్యూటివ్ గా ఎం.సాయి శ్రవణ్, జి. పవన్ కుమార్ పోటీ పడుతున్నారు. మహిళ జూనియర్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్ కు మహిళలకు ఒకటి కేటాయించగా ఎవరు నామినేషన్ వేయలేదు. సబ్ కోర్ట్ కార్యదర్శిగా పి.భవాని ఒక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవమయ్యారు. కోశాధికారిగా బుర్రి సైదయ్య , స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా పోత్తూరు హరి మణికంఠ, లైబ్రేరియన్ గా ఆకుల నాగార్జున ఒక్కొక్కరే నామినేషన్ వేయటంతో వారు ఏకగ్రీవమయ్యారు. ఈ నెల 31 ఉదయం 10 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల అనంతరం ఓట్ల లెక్కింపు, విజేతల వివరాలు తెలియ చేస్తామని ఎన్నికల అధికారులు తెలిపారు.

# ప్రభుత్వ స్థలాల పై కినుక ఏలా..?

## -ఉనికి కోల్పోతున్న ఆర్అండ్‌బి అతిథి గృహం ప్రాంగణం -తప్పెవరిది...? మీమాంసలో జనం

పొన్నూరు, మార్చి 21,ప్రభాతవార్త: ప్రజాస్వామ్యం అధికారుల చేతిలో కీలుబొమ్మయి విలవిలలాడుతోందని స్పష్టమవుతుంది. నమ్మి నాయకులను ఎన్నుకుంటే అధికార దర్పంతో నట్టేట ముంచుతున్నారని పట్టణ పౌరులు వాపోతున్నారు. కొద్ది మంది శ్రమి జీవులను దృష్టిలో పెట్టుకొని అధికారులు ఏ స్వార్థానికైనా తెరతీయడానికి వెనుకాడబోరని మరోసారి స్పష్టమైంది. పట్టణ నడిబొడ్డులో ఉన్న ఆర్అండ్‌బి, పంచాయితీరాజ్ సముదాయాల అతిథి గృహానికి ఒక ప్రత్యేక విలువ ఉంది. ఆ విలువను గత పార్టీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య నీరు గార్చారు. అతిథి గృహం తూర్పు భాగంలో ఉన్న భూములకు సంబంధించి రైతులకు దగ్గరి మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పి అతిథి గృహ ప్రాంగణం ప్రహరీ గోడలను పగులకొట్టి ప్రధాన రహదారి నుంచి అతిథి గృహంలో గుండా మార్గాన్ని ఏర్పాటు చేశారు. దీని వెనుక స్వార్థ ప్రయోజనాలున్నాయని, కొద్దిపాటి రైతులకు రియల్ ఎస్టేట్ ప్రయోజనాలను కల్పిస్తూ తీసుకున్న నిర్ణయమేనని అప్పటి ప్రతిపక్ష నాయకుడు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఘంటా పథంగా వ్యతిరేకించారు. ప్రస్తుతం ధూళిపాళ్ళ అధికారంలోకి వచ్చి రెండేళ్ళు గడుస్తున్నా ఈ రహదారిపై చర్యలు శూన్యం. అప్పట్లో తెనాలి సబ్ కలెక్టర్ ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని స్వయంగా పరిశీలించారు. ఈ రహదారిని ఇవ్వడం సరైన విధానం కాదని రైతు ప్రయోజనాలను కాపాడేందుకు జగన్నాథస్వామి ఆశ్రమం వెనుకవైపు ఉన్న రహదారిని మెరుగు పర్చి మరింత వసతులు కల్పించాలని సూచించారు. ప్రస్తుతం ఆ పంట భూములు రియల్ ఎస్టేట్ భూములుగా రూపుదిద్దుకొని విచ్చలవిడిగా వ్యాపారం సాగిస్తున్నారు. ఈ తప్పు ఎవరిది...? దీన్ని పరిశీలించగల నాయకుడు



ఉన్నాడా...? అని పట్టణంలో చర్చించుకోవడం గమనార్హం. మాజీ ఎమ్మెల్యే కిలారి తమ అధికారాన్ని పూర్తిస్థాయిలో దుర్వినియోగ పరిచారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దాన్ని చక్కదిద్దాల్సిన ప్రస్తుత ఎమ్మెల్యే ధూళిపాళ్ళ ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారో అర్థం కావడం లేదంటున్నారు ప్రజలు. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ విలువలు కలిగిన ఆర్అండ్‌బి అతిథి గృహ ప్రాంగణం ఉనికిని కోల్పోయే ప్రమాదం దాపురించిందని బహిరంగ విమర్శలు చేస్తున్నారు.

# ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌కు తీర్థప్రసాదాలు అందించిన ఆలయ కమిటీ సభ్యులు

చిలకలూరిపేట, మార్చి 21, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణం బెస్తపాలెంలో వేంచేసియున్న శ్రీ సీతారామ సమేత కావమ్మ తల్లి మారయ్య స్వామి వార్ల దేవస్థానంలో నిర్వహించిన పవిత్ర ఉత్సవాల సందర్భంగా ఆలయ కమిటీ పెద్దలు మర్రి రాజశేఖర్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, దేవస్థాన ప్రధాన అర్చకులు జొన్నాదుల రవిబాబు వేద మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వదించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించారు.ఈ సందర్భంగా శ్రీ సీతారామ స్వామి వార్ల చిత్రపటాన్ని, అలాగే గత సంవత్సర ఉత్సవాల్లో మర్రి రాజశేఖర్ పాల్గొన్నప్పుడు తీసిన



చిత్రపటాన్ని బహుకరించారు. సాపా వీర రాఘవులు గారు, సాపా వెంకట రామారావు గారు, తంగిరాల హనుమంత రెడ్డి , సాపా ఆదినారాయణ, ఇమ్మడి సురేంద్ర , బోడపాటి హనుమంతు , వడ్లమూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లూథరన్ ఉన్నత పాఠశాల నాన్ టీచింగ్ స్టాఫ్ రికార్డు అసిస్టెంట్ రత్నం రాజు మృతి

**యడ్లపాడు, మార్చి 21, ప్రభాతవార్త :** యడ్లపాడు లూథరన్ ఉన్నత పాఠశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్ రికార్డు అసిస్టెంట్ రత్నం రాజు(61)అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన ఆయన 1982 లో రికార్డు అసిస్టెంట్ గా ప్రకాశం జిల్లా తర్లుపాడు గ్రామంలో నీ లూథరన్ హై స్కూల్ లో నియామకం అయ్యారు. గత 30 ఏళ్ల కిందట బదిలీపై ఎడ్లపాడు లూథరన్ హై స్కూల్ కు బదిలీపై వచ్చారు. నాటినుండి ఇక్కడే విధులు నిర్వహిస్తూ ఎయిడెడ్ యాజమాన్యం ఉద్యోగులతో సన్నిహితంగా ఉంటూ విద్యార్థులకు సేవలు అందిస్తూ విధులు పట్ల అంకితభావంగా పని చేస్తున్నారు. రెండేళ్ల కిందట హార్ట్ స్ట్రోక్ వచ్చిన తట్టుకున్న ఆయనకు ఈ నెల 17వ తేదీన బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. దీంతో గుంటూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తరలించి చికిత్స అందించారు. శుక్రవారం సాయంత్రం చికిత్స పొందుతూ మృతి చెందారు. శనివారం ఆయన భౌతిక కాయని తిమ్మాపురం లోని స్వగ్రాహానికి తీసుకువచ్చారు. సాయంత్రం స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.



# నిరుపేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

## పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్

**పెదకూరపాడు,మార్చి21,ప్రభాతవార్త:** నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరంగా మారిందని పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు. మండలంలోని పలు గ్రామానికి చెందిన 11 మంది లబ్ధిదారులకు రూ. 10 లక్షల 61 వేల 985 రూపాయలను చెక్కుల రూపంలో అందజేశారు. సందర్భంగా భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా పెదకూరపాడు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వందలాది మంది ఆరోగ్యవంతంగా మారుతున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,, మంత్రి లోకేస్ లకు కృతజ్ఞతలు తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, పార్టీ సీనియర్ నాయకులు మద్దినేని సత్యం, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు జంగాల వరప్రసాద్, అతిమల్ల వెంకటకృష్ణ, ఏరువ బాలిరెడ్డి, సరిపూడి గోపి తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ విందు కార్యక్రమంలో పాల్గొన్న వైకాపా నేత సుధీర్‌భార్గవ్‌రెడ్డి

**సత్తెనపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:** రంజాన్ పండుగను పురస్కరించుకుని విందు కార్యక్రమంలో నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త డాక్టర్ గజ్జల



సుధీర్‌భార్గవ్‌రెడ్డి పాల్గొన్నారు. స్థానిక 27వ వార్డుకు చెందిన నియోజకవర్గ వైకాపా యువజన విభాగం అధ్యక్షుడు షేక్ ముక్తియార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ, మండల, గ్రామ, వార్డు వైకాపా అనుబంధ విభాగాల బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేద మహిళలకు నిత్యావసర సరుకుల పంపిణీ

**సత్తెనపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:** సత్తెనపల్లి పట్టణంలోని ఎన్జీవో హోం సెంటర్ లో అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం దాత క్యాలిబర్ జానీ సహకారంతో రంజాన్ పండుగ సందర్భంగా పట్టణానికి చెందిన ఇద్దరు పేద మహిళలకు నిత్యావస సరుకులు పంపిణీ చేశారు.



ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మాతంగి సాంబశివరావు మాట్లాడుతూ అమ్మ చేయూత చారిటబుల్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం కొనియాడారు. యువత ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకుని నిరుపేదలకు సహాయ సహకారాలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు కుమ్మరి దస్తగిరి, సభ్యులు చింకా అంకమ్మరావు, పిక్కిలి శివ, గుంటూరు గోవిందు, కాటుమాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పురస్కార గ్రహీతకు సత్తెనపల్లి చైతన్య కళా స్రవంతి సత్కారం

**సత్తెనపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:** సరిగమ సంగీత పరిషత్, ఆకివీడు ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాన్ని వేడుకలను ఐఎంఏ హాల్ ఆకివీడులో



నిర్వహించారు. సత్తెనపల్లికి చెందిన పులహరి భాను, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఛత్రపతి కళాపరిషత్ నిర్వాహకులు సరిగమ ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. ఆ సందర్భంగా సత్తెనపల్లి చైతన్య కళా స్రవంతి అభినందన సత్కార కార్యక్రమం నిర్వహించారు. చైతన్య కళా స్రవంతి కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్. కళ్లెం విష్ణువర్ధన్. జి అమర్ నాథ్. కల్లూరి నాగ బ్రహ్మాచారి, అభిమానులు పాల్గొన్నారు.

# హోటళ్ళ గ్యాస్ సమస్యకు త్వరలో పరిష్కారం : మంత్రి నాదెండ్ల

**విజయవాడ, మార్చి 20 (ప్రభాతవార్త) :** అంతర్జాతీయ యుద్ధ పరిణామాల నేపథ్యంలో ఏర్పడిన గ్యాస్ కొరతను ఆధారంగా చేరుకుని వాణిజ్య సిలిండర్లను అధిక ధరలకు విక్రయించే గ్యాస్ డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ హెచ్చరించారు. దక్షిణ భారతదేశ హోటల్ యజమానుల సంఘ నాయకులు రామిశెట్టి వీరాస్వామి, విజయవాడ హోటల్ యజమానుల సంఘం అధ్యక్షులు పి.వి.రమణ, కార్యదర్శి చైతన్య సామ, ఎస్.మురళీధర్ రెడ్డి, పలువురు నాయకులు శుక్రవారం మంత్రి నాదెండ్లను కలిసి హోటళ్ళకు గ్యాస్ సరఫరాలో ఎదురవతున్న ఇబ్బందులను వివరించారు. వాణిజ్య అవసరాలకు గ్యాస్ లభ్యత 10శాతం కూడా ఉండటం లేదని డీలర్లు గ్యాస్ ను బ్లాక్ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెలిపారు. గ్యాస్ కొరత కారణంగా ఇప్పటికే కొందరు హోటళ్ళను మూసివేశారని, ఇదే పరిస్థితి కొనసాగితే హోటళ్ళను పూర్తిగా నిలిపివేసే పరిస్థితి వస్తుందని వివరించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ వాణిజ్య గ్యాస్ ను అధిక ధరలకు విక్రయించే డీలర్ల వివరాలను అందిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్యాస్ పంపిణీలో అవకతవకలకు పాల్పడుతున్న 9 ఏజెన్సీల లైసెన్సులను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం గృహ అవసరాలపై పూర్తి స్థాయిలో శ్రద్ధ చూపుతోందని, త్వరలో వాణిజ్య అవసరాలపై కూడా చర్యలు తీసుకుని సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ప్రస్తుత పదవ తరగతి, ఇంటర్ పరీక్షలు జరుగుతూ ఉన్నందున హాస్టళ్ళకు నిరంతరాయంగా గ్యాస్ సరఫరా చేస్తున్నామని, త్వరలో హాస్టళ్ళకు సెలవులు ప్రకటించనున్నందున వారికి పంపే గ్యాస్ ను హోటళ్ళకు సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. హోటళ్ళకు గ్యాస్ సరఫరా విషయంలో జాయింట్ కలెక్టర్లకు దిశానిర్దేశం చేశామని, హోటళ్ళపైనే జీవనాధారం సాగించే వారి పట్ల సానుకూలంగా వ్యవహరించాలని ఆదేశించినట్లు తెలిపారు.

# తిరువూరు నియోజకవర్గంలో భక్తి ప్రపత్తులతో ఘనంగా రంజాన్..

## - ఖురాన్ మనుషులకు రుజుమార్గాన్ని బోధిస్తుంది

ఎ కొండూరు, మార్చి 21, ప్రభాతవార్త : ఎన్టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం తిరువూరు ఎ కొండూరు విసన్నపేట గంపలగూడెం మండలాల్లో ముస్లీం సోదరులు శనివారం ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పర్వదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ఆనందోత్సాహాలతో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా తిరువూలరు ఎ కొండూరు విసన్నపేట గంపలగూడెం మండలాల్లో ఈద్గాల వద్ద మత గురువుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఈద్ నమాజ్‌ను విశ్వాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువులు మాట్లాడుతూ దివ్యఖురాన్ గ్రంథం ఆవిష్కరించిన రంజాన్ మాసం మనుషులకు రుజుమార్గాన్ని బోధిస్తుందని సత్యాసత్యాలను వేరుచేసి చూపిస్తుందని మనుష్యుల మధ్య పరస్పర ప్రేమాభిమానాలు కనికరం సహానుభూతి ఉపకారం సోదరభావం వంటి సద్గుణాలను పెంపొందిస్తుందని తిరువూరు జామియా మస్జిద్ మతగురువు మొహమ్మద్ లియాఖాత్ హుస్సేన్ రజ్వీ తెలిపారు. ఈ సామూహిక ప్రార్థనల్లో లోక కళ్యాణం కోసం ప్రార్థించారు. మానవాళికి వచ్చే ముప్పులను తప్పించమని అల్లాకు దువా (వేడుకోలు) చేశారు. ఈద్ నమాజ్ ముందు ఫిత్రాదానం జకాత్ నిర్వహించారు. ముస్లీం సోదరులు హిందూ క్రైస్తవ సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# షాదీఖానా అభివృద్ధికి 18.69 లక్షలు ఎంపీ ల్యాడ్స్ నిధులు

**తిరువూరు, మార్చి 21, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా, తిరువూరులో షాదీఖానా అభివృద్ధి నిమిత్తం ఎంపీ ల్యాడ్స్ నుండి 18.69 లక్షలు నిధులు మంజూరయ్యాయని దీనికి సహకరించిన ఎంపి కేశినేని (శివనాథ్) చిన్నికి రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ అబ్దుల్ హుస్సేన్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. రాష్ట్ర ఆర్గానిక్ ప్రోడక్ట్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ శాఖ కమిషన్ కృష్ణతేజకు ప్రత్తిపాటి సత్కారం

**చిలకలూరిపేట, మార్చి 21, ప్రభాతవార్త:** పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ కమీషనర్ మైలవరపు కృష్ణతేజను ఆయన స్వగృహంలో



ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం గ్రామాల్లో చాలా మార్పులు వచ్చాయని,ఆ శాఖకు వన్నెతెచ్చారని ప్రత్తిపాటి కొనియాడారు, అదేవిధంగా కృష్ణతేజ కుటుంబంతో ఉన్న సత్సంబంధాన్ని గుర్తుచేసుకొని ఆయన కుటుంబసభ్యులతో మాట్లాడారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించడంలో కమిషనర్ కృష్ణతేజ కృషిచేస్తున్నారని పేర్కొంటూ దుశ్శాలాలతో సత్కరించారు.

# నిత్యావసర సరుకుల పంపిణీ

**సత్తెనపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:** సత్తెనపల్లిలోని 5వ వార్డులో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి గుడిపూడి హనుమంతరావు కుమారుడు కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేసుకుంటూ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా బాగా చితికిపోయిన



కుటుంబానికి ప్రజా చైతన్య భారతి సేవా సంస్థ ఆధ్వర్యంలో అధ్యక్షులు ధూపకుంట్ల జానకి రామయ్య , ముప్పాళ్ళ ఎంపీపీ అడ్వకేట్ కల్లం వీర భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పిల్లుట్ల ఆంజనేయులు సెక్రటరీ కలపాల ప్రేమ్ కుమార్ ట్రెజరర్ మల్లేశ్వరరావు సంస్థ సభ్యులు పొత్తూరు రామకోటయ్య, కె.నాసరయ్య హోటల్ ప్రసాద్, చేపూరి వెంకటేశ్వర్లు, పి పెద్దన్న, హరిబాబు, సుబ్బారావు, ఆయుర్వేద బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# బాలికలకు హెచ్‌పివి వ్యాక్సినేషన్

**సత్తెనపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:** ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 13 సంవత్సరాలు నిండి 15 సంవత్సరాల లోపు బాలికలకు గర్భాశయ కాన్సర్ రాకుండా హెచ్‌పివి వ్యాకిన్ 15 మంది బాలికలకు వ్యాక్సిన్ వేయించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రపరిధిలో 434 మంది అర్హత కలిగిన బాలికలు ఉన్నారని ఇప్పటి వరకు 145 మంది బాలికలు హెచ్‌పివి వ్యాక్సిన్లు అందించామని ఫణిదం ప్రాథమిక కేంద్ర వైద్యాధికారి శివలీలా తెలియ జేశారు. ఈ వ్యాక్సిన్ చాలా మంచిదని ఇది మనప్రభుత్వం ఉచితంగా అంద చేస్తుందని వ్యాక్సిన్ చేపించు కున్న బాలికలకు వెంటనే వ్యాకిన్ వేపించుకున్నట్లు ధ్రువపత్రాన్ని అంద చేస్తున్నామని అన్నారు. ఈ వ్యాక్సిన్ కు అర్హతకలిగిన బాలికలు వ్యాక్సిన్ కొరకు వచ్చేటప్పుడు వారి వెంట ఆధార్ కార్డు తప్పని సరిగా తీసుకొని రావాలని ఆ భాలికల తల్లి లేక తండ్రి, సంరక్షకుల అనుమతి పత్రం కూడా తీసుకొని రావాలి అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కవిత, మీనాక్షమ్మా, అశీర్వాదం,ఆరోగ్య పర్యవేక్షకులు పి,మణిరావు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు పి మేరీ రాణి, వెంకాయమ్మ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నేత కోటయ్య కుటుంబ సభ్యులకు ప్రత్తిపాటి పరామర్శ

**చిలకలూరిపేట, మార్చి 21, ప్రభాతవార్త:** చిలకలూరిపేట నియోజకవర్గం, నాదెండ్ల మండలం, తుబాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుగుండూరి కోటయ్య



ఇటీవల మరణించారు. కాగా శనివారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆయన నివాసంలో జరిగిన కార్యక్రమంలో కోటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు.

# పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కలిసిన చిట్టా విజయభాస్కర రెడ్డి

సత్తెనపల్లి, మార్చి 21, ప్రభాతవార్త: జైలు నుంచి విడుదలైన మాచర్ల పిన్నెల్లి రామకృష్ణ రెడ్డిని ఆయన నివాసంలో వైకాపా రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్, చిలకలూరిపేట నియోజకవర్గ పరిశీలకుడు చిట్టా విజయభాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శాలువా తో సత్కరించి కేసు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



# జనావాసాల మధ్య మద్యం షాపు ఏర్పాటు యోచన వద్దంటూ 'దరువూరి'కి ఆర్యవైశ్య సంఘం వినతి

**సత్తెనపల్లి, మార్చి 21, ప్రభాతవార్త:** స్థానిక గీతా మందిరం ఎదురుగా జనావాసాల మధ్యలో మద్యం షాపు ఏర్పాటు చేయాలని ఏర్పాటు చేయాలని ఉధృతంగా ప్రయత్నం చేస్తున్నారని, ఈ ప్రాంతంలో మద్యం దుకాణానికి అనుమతి వద్దంటూ... స్థానికులు



ఆందోళన వ్యక్తం చేశారు. ఐసిఐసిఐ బ్యాంక్ అతి దగ్గరలో అంటే ఇక్కడ ఎవరు పెళ్లి చేసుకోవాలన్నా ముందు వెంకటేశ్వర స్వామికి కొండకి ఎదురు నడుస్తూ అలవాటు ఉందన్నారు. అందువలన ఆర్యవైశ్య సంఘం తరఫున విన్నవించుకుంటున్నామని పేర్కొన్నారు. ఈమేరకు జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు, స్థానిక ప్రముఖుడు దరువూరి నాగేశ్వరరావుకు వినతిపత్రం అందించారు.

